
కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 14, జులై 2023 | 16 & శీపల్లీ

## తెలంగాణపై ఆంధ్ర నాయకులు విషం చిమ్ముతున్నారు

- విద్యారంగంలో ఏపీకి ఒక్క అవార్డైన వచ్చిందా - ఏపిమంత్రి బొత్స వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి గంగుల



9లో...

## ఆ ఐదు గ్రామాల రైతులకు

# దిక్కెవ్వరు లేరా..?



మంథని - ప్రభాతవార్త : కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం అవుతుందంటే తమకు సాగునీటికి ఇబ్బందులు పడే బాధ తీరుతుందనే రైతులు సంతోషించారు. ప్రభుత్వం అడిగిన వెంటనే తమ భూములను ప్రాజెక్టు నిర్మాణానికి ఇచ్చి మిగిలిన భూముల్లో పంటలు పండించుకోవచ్చుననే ఆశతో ఉన్న రైతులకు అన్నారం బ్యారేజీ బ్యాక్ వాటర్ మూలంగా ఐదు గ్రామాల రైతుల భూములు నిత్యం నీటిలో మునిగి ఉండటంతో వ్యవసాయ చేసుకోలేని దుస్థితిలో ఉండి రైతులు అడ్డగోలుగా ఇబ్బందులుపడాల్సి వస్తుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా అన్నారం బ్యారేజీలో నీటిని నిల్వచేసే క్రమంలో ఇరిగేషన్ అధికారులు నిర్మించిన కరకట్ట కింది భాగం నుండి గోదావరి బ్యాక్ వాటర్ మంథని మండలంలోని ఆరెంద, మల్లారం, వెంకటాపూర్, అమ్మగారి పల్లె, ఖాన్‌సాయిపేట గ్రామాలకు చెందిన 450 ఎకరాలు నిత్యం ముంపు నీటిలో తేలియాడటంతో ఆ గ్రామాల రైతులు వ్యవసాయం చేసుకోవటానికి వీలులేకుండా పోతుంది.

**పట్టించుకోని ప్రభుత్వం పత్తాలేని క్రాఫ్ హాలీడే**

**నిత్యం ముంపులోనే ఉంటున్న 450 ఎకరాల వ్యవసాయ భూమి**

2లో..

## అభివృద్ధి పనులను ప్రారంభానికి

# సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



2లో..

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులతో కలిసి వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆధ్యాత్మిక ఉట్టిపడేలా నిర్మించిన నంది కమాన్ జంక్షన్, 1 కోటి 98 లక్షల రూపాయలతో బ్రిడ్జి నుండి వైకుంఠధామం వైపు 330 మీటర్ల మేర నిర్మించిన మూలవాగు బండ్, 2 కోట్ల 91 లక్షల రూపాయలతో నిర్మించిన వెజ్ మార్కెట్, 31 లక్షల 60 వేల రూపాయలతో నిర్మించిన బయో గ్యాస్ ప్లాంట్, మిషన్ భగీరథ ట్యాంకు, కోతుల వారి కాలనీలో నిర్మించిన 40 డబుల్ బెడ్‌రూం ఇండ్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

## జులై 15లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రవేశాల కోసం

2లో...

# దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జులై 15లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ

# ఓటు హక్కు కల్పించాలి

నకిలీ ఓటర్లను గుర్తించి అర్హులైన వారిని ఓటరు జాబితాలో చేర్చాలి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత సంబంధించిన అంశాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.



2లో...

# ఆ ఐదు గ్రామాల రైతులకు దిక్కెవ్వరు లేరా..?

**మొదటి పేజి తురువాయి..**

దీనితో వారు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రాజెక్టు నిర్మాణంతోతాము వ్యవసాయం చేసుకోలేని పరిస్థితిలో ఉన్నామని తమకు ఉన్న వ్యవసాయ భూముల్లో ప్రతి సంవత్సరం రెండు పంటలు పండించుకుంటామని అలాంటి గత 5 సంవత్సరాల నుండి ఏలాంటి పంటలు పండించుకోలేక పోతున్నామని ్రతి సంవత్సరానికి రెండు పంటల చొప్పున ఈ ఖరీఫ్ సీజన్ వరకు 10పంటలను కోల్పోవలసి వచ్చిందని ముంపు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు సంవత్సరాల నుండి ఐదు గ్రామాల రైతులు ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నో వినతిపత్రాలు అందించినను ఏలాంటి స్పందన లేకుండా పోయిందన్నారు. న్యాయం కోసం ఐదు గ్రామాల రైతులు అనేక సార్లు ఆందోళనలు చేపట్టి రాస్తారోకో చేసి తమ నిరసనను వ్యక్తం చేసినను ఏలాంటి న్యాయం జరగలేదని వారు వాపోయారు. ప్రభుత్వ అధికారులు ముంపు గ్రామాల్లోని వ్యవసాయభూములు ఎంతమేరకు ముంపునకు గురవుతున్నాయో సర్వేలు నిర్వహించినను ప్రభుత్వం నుండి ఏలాంటి పరిహారం అందటం లేదనా న్నరు. ఈ ఐదు గ్రామాల రైతులకు క్రాఫ్ హాలీడేను ప్రభుత్వం ప్రకటించి 450 ఎకరాల రైతులకు నేఇ ఖరీఫ్ పంటతో 10పంటలకు గాను కేవలం 4 పంటలకు మాత్రమే క్రాఫ్ హాలీడేను డబ్బులు ఇచ్చారని ఇంకా 6 పంటలకు సంబంధించిన డబ్బులు ఇవ్వలేదన్నారు. క్రాఫ్‌హాలీడే డబ్బులు ఇచ్చేదానిలో రైతు బంధు డబ్బులు మినహాయించి ఎకరానికి రూ.19వేలు ఇచ్చినట్లు రైతులు తెలిపారు. వ్యవసాయం చేసుకోవటానికి వీలులేకుండా ఉన్న 450ఎకరాల వ్యవసాయ భూమిని ప్రభుత్వమే మార్కెట్ దర ప్రకారం కొనుగోలు చేసి తీసుకోవాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు. తాము వ్యవసాయం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందకుండా కేవలం కంటితుడుపు చర్యగా ఎకరానికి రైతుబంధు మినహాయించి రూ.19వేలు ఇవ్వటంతో తాము ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని రైతులను ఏడిపించి ప్రభుత్వం తమాషా చూస్తుందని తమ ఏడుపు భాధ ప్రభుత్వానికి తగులుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- నమ్మించి రైతులను గోదావరిలో కలిపిన ప్రభుత్వం**
**- సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా తమ గ్రామాల రైతులు రెండు పంటలు పండే విలువైన భూములను 5సంవత్సరాల క్రితం ఇచ్చామని గోదావరికి కరకట్ట నిర్మించగా కింది నుండి బ్యాక్‌వాటర్ పైకి వచ్చి మిగిలిన భూముల్లో నీరు నిలిచిపోవటంతో తాము వ్యవసాయం చేసుకునే పరిస్థితి లేకుండా పోయిందని వెంకటాపూర్ సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్ తెలిపారు. ప్రభుత్వం రైతులను నమ్మించి తీరా భూములను తీసుకున్న తరువాత వారిని గోదావరిలో కలిపిందన్నారు. రెండు పంటలు పండే దాదాపు 450 ఎకరాల వ్యవసాయ భూమి నేడు ముంపు నీటిలో తేలియాడుతుందని క్రాఫ్ హాలీడే 10పంటలకు కేవలం 4పంటలకే ఇచ్చారని అదికూడ రైతుబంధు కలుపుకొని ఇచ్చారని ఆయన తెలిపారు. ముంపు రైతులకు న్యాయం చేసేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అదేవిదంగా ముంపు భూములను మార్కెట్‌ధరతో కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**- ముంపు భూములను ప్రభుత్వం తీసుకోవాలి**
**- మానెం విస్సన్న మల్లారం మాజీ సర్పంచ్**



కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా తమవిలువైన రెండు పంటలు పండే వ్యవసాయ భూములను ప్రభుత్వానికి ఇచ్చామని మిగిలిన భూముల్లో వ్యవసాయం చేసుకోవటానికి వీలులేకుండా గోదావరి బ్యాక్ వాటర్‌తో మునిగి ఉంటునా న్నయని తమ ముంపు భూములను ప్రభుత్వం ఎకరానికి రూ.20లక్షల చొప్పున కొనుగోలు చేయాలని మల్లారం మాజీ సర ్పంచ్ మానెం విస్సన్న డిమాండ్ చేశారు. ముంపుకు గురవుతున్న 450 ఎకరాలకు క్రాఫ్ హాలీడే నామమాత్రంగా ఇచ్చారని ఇంకా 7పంటల వరకు క్రాప్‌హాలీడే డబ్బులు ఇవ్వాలని ఆయన అన్నారు. వ్యవసాయం చేయటానికి వీలులేని భూములను వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేసి పంటనష్ట పరహారం చెల్లించాలని ఆయన కోరారు.

**- ముంపు గ్రామాల రైతులకు అండగా ఉంటా**
**- ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**



మంథని నియోజవర్గంలోని గోదావరినదిపై నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూలంగా నియోజకవర్గంలోని ప్రజలకు, రైతులకు ఏలాంటి ఉపయోగం లేకుండా పోయిందని ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా నియోజకవర్గంలోని వేలాది ఎకరాలు ప్రభుత్వం తీసుకోగా ప్రస్తుతం బ్యాక్‌వాటర్ మూలంగా వేలాది ఎకరాలు నీటమునిగి పంటలు పండించుకునే స్థితిలో రైతులు లేకుండా పోయారని రైతులకు న్యాయం జరిగే విధంగా తాను వారికి అండగా ఉండి ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకవస్తానని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు తెలిపారు. ప్రాజెక్టు మూలంగా కాళేశ్వరం నుండి సుందిళ్ల వరకు బ్యాక్‌వాటర్‌తో ప్రతి సంవత్సరం పంటపొలాలు నీటమునిగి రైతులు అనేక విధాలుగా నష్టపోతున్నారని వీరికి న్యాయం చేయాలని పంటనష్ట పరిహారం కోసం ప్రభుత్వంపైన ఒతి ్తడి తీసుకరావటంతో పాటు ముఖ్యమంత్రిని, వ్యవసాయ మంత్రిని, ప్రధానకార్యదర్శిలను పలుమార్లు కలిసి వివరించటం జరిగిందన్నారు. ఇంతవరకు 4సార్లు క్రాఫ్‌హాలీడే డబ్బులు వచ్చాయని మరో 6పంటల క్రాఫ్ హాలీడే డబ్బులను రైతులకు ఇప్పించే విధంగా కృషిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమస్యపైన అసెంబ్లీలో పలుమార్లు మాట్లాడినట్లు ఆయన తెలిపారు. ముంపు గ్రామాల ప్రజలు, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు వారివెంట ఉండి పోరాటం చేస్తానని ఆయన తెలిపారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి

**మొదటి పేజి తురువాయి..**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష మాట్లాడుతూ నకిలీ ఓటర్లను గుర్తించి అర్హులైన వారిని ఓటరు జాబితాలో చేర్చాలని అధికారులను ఆదేశించారు. అన్ని పోలింగ్ స్టేషన్ల వ్యక్తిగత తనిఖీ చేసి డబ్ల్యూఆర్‌టి ఎంఎఫ్,ఎన్నికల విభాగానికి సంతకం చేసిన కాపీని తమకు అందజేయాలని అన్నారు.అలాగే ఎలక్షన్ కమిషన్ నిర్దేశించిన విధి విధానాలను అనుసరించి పోలింగ్ స్టేషన్‌ను సంబంధించి ఖరారు చేయడం,ఎన్నికల విభాగానికి అవసరమైన ప్రొఫార్మాలో నివేదికలను తయారు చేసి రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించారు.(3) కంటే ఎక్కువ పిఎస్,సమర్పణ ఉన్న స్థానాల కోసం పిఎస్ యొక్క గుర్తించాలని,ముసాయిదాలో గుర్తించబడిన భవనాలను,ఈ మార్గదర్శకాలను అనుసరించి సవరించిన షెడ్యూల్ ప్రకారం 6,7,8 ఫారంలను క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు.ఇ రోల్‌లో పిడబ్ల్యూడి ఓటర్లను ఫ్లాగ్ చేయడానికి ఫారం 8 సేకరించాలని,పిఎస్ వారీగా సమన్వయం చేసుకుంటూ పక్క ప్రణాళికలతో సిద్దం చేయాలని అధికారులు ఆదేశించారు.రాష్ట్ర సగటు కంటే తక్కువ 74 శాతం అన్ని రూపాల్లో బిఎల్‌వో కి అత్యంత ముఖ్యమైన శిక్షణ,ప్రాసెసింగ్ పద్దతి అని బిఎల్వోల నుండి దృవీకరణ తీసుకోవాలని సూచించారు.నకిలీ ఓటర్లను గుర్తించి వారిని తొలగించి అర్హులైన వారిని ఓటరు జాబితాలో చేర్చాలని అధికారులను ఆదేశించారు.పిఎస్ వారీగా బూత్‌స్థాయి ఏజెంట్ల నియామకం కోసం రాజకీయ పార్టీలతో సమన్వయం చేసుకోవాలని,విస్తృతమైన ఎస్‌విఈఈపి కార్యకలాపాలు ఎన్నికల విభాగానికి రెగ్యులర్ నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత,మంద మకరంద్,రెవెన్యూ అధికారులు,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.





# ఏడాదిలోగా రైల్వే ఓవర్ బ్రిడ్జిని పూర్తి చేస్తాం



**- భవిష్యత్ తరాల అవసరలకు దూరదృష్టితో ఆర్వోబి నిర్మాణం**
**- 14.74 కోట్లతో 750 మీటర్ల పొడవు, 21 మీటర్ల వెడల్పుతో ఆర్‌ఓబి నిర్మాణం**
**- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని జిల్లాలో రైల్వే ఓవర్ బ్రిడ్జి(ఆర్ఓబి) నిర్మాణ పనులను చేపడుతున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం కరీంనగర్ రూరల్ మండలం తీగలగుట్ట పల్లి వద్ద 154.74 కోట్లతో నిర్మించనున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి(ఆర్వోబి) నిర్మాణ పనులను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, కలెక్టర్, చొప్పదండి, మానకొండూరు శాసనసభ్యులు, ఎమ్మెల్సీ లతో కలిసి రాష్ట్ర బీసీ సంక్షేమ పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశింఇ మంత్రి మాట్లాడుతూ.. రాబోయే 30 నుండి 40 సంవత్సరాల వరకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా దూరదృష్టితో రైల్వే ఓవర్ బ్రిడ్జి(ఆర్ఓబి) నిర్మాణాన్ని చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో రైల్వే ట్రాక్ ఉంటే ఖచ్చితంగా రైల్వే ఓమర్ బ్రిడ్జి ఉండాలని, అందుకు అనుగుణంగా 750 మీటర్ల పొడవు, 21 మీటర్ల వెడల్పులతో ఆర్వోబిని నిర్మించడానికి శ్రీకారం చుట్టామన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి కావాలసిన సర్వీస్ రోడ్ల నిర్మాణం, స్థలసేకరణ, ఇతర వసతులను కల్పించి ఏడాదిలోగా నిర్మాణాన్ని పూర్తిచేయడం జరుగుతుందని వివరించారు. బ్రిడ్జి నిర్మాణంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా సర్వే పనులను చేపట్టడం జరుగుతుందని, పనులు సకాలంలో పూర్తి చేసేలా తగినచర్యలను తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. ఆర్ఓబి నిర్మాణాన్ని 4 వరుసల మార్గంగా తీర్చిదిద్దడం జరుగుతుందని, పెద్దపల్లి నుండి నిజామాబాద్ వరకు కనెక్టివిటీ రావడంతో, ఈ లైన్‌లో రైళ్ల రాకపోకలు పెరిగాయని, ప్రధానంగా గూడ్స్ రైళ్ళు ఈ లైన్స్ గుండా వెళ్తుండడంతో ట్రాఫిక్ సమస్యలు తలత్తయాని, ఈ సమస్యలకు శాస్వత పరిష్కారాన్ని చూపేలా రైల్వే ఓవర్ బ్రిడ్జి(ఆర్వోబి) పనలును చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, జిలాన పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, చొప్పదండి, మానకొండూరు ఎమ్మెల్యేలు సుంకె రవి శంకర్, రసమయి బాలకిషన్, మేయర్ సునీల్‌రావు, డిపూట్యీ మేయర్ చల్ల స్వరూప రాణి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, కొత్తపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రుద్రరాజు, సుడా చైర్మన్ జి.వి.రామకృష్ణారావు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభానికి సిద్ధం చేయాలి

**మొదటి పేజి తురువాయి..**

అలాగే గుడి చెరువు ప్రాంగణంలో శివార్చన స్టేజీ నిర్మాణం, గుడి చెరువు అభివృద్ధి పనులు, తదితర పనులకు శంకుస్తాపన చేసేలా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. మున్సిపల్, రెవెన్యూశాఖల అధికారుల క్షేత్ర స్థాయిలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు చేయాల్సిన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టిసారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, ఎన్.ఖీమ్యానాయక్, ఆర్డీవో పవన్ కుమార్, ఆలయ ఈవో కృష్ణప్రసాద్, ఆర్అండ్‌బి ఈఈ శ్యామ్ సుందర్, తహసీల్దార్ రాజు, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, డిఈ తిరుపతి, ఏఈలు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# జులై 15లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

**మొదటి పేజి తురువాయి..**

2023-24 సంవత్సరానికి పెద్దపల్లి జిల్లాలో గల బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ (రెసిడెన్షియల్ అండ్ నాన్ రెసిడెన్షియల్) కింద పాఠశాలల్లో ఒకటవ తరగతి (నాన్ రెసిడెన్షియల్)లో 70 సీట్లు, 5వ తరగతి (రెసిడెన్షియల్)లో 73 సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ప్రవేశ దరఖాస్తు గడువు జులై 15తో ముగుస్తుందని, ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. లాటరీ పద్ధతిన రిజర్వేషన్ ప్రకారం విద్యార్థులకు సీట్ల కేటాయింపు ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. అభ్యర్థులకు దరఖాస్తు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం, సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో రూం నెంబర్ 232లో లభిస్తుందని, దరఖాస్తులను తగు ధ్రువీకరణ పత్రాలతో కులం, ఆదాయం, నివాసం, రేషన్ కార్డు, జనన తేదీ, ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు పత్రాలతో జులై 15 సాయంత్రం 5గంటల లోపు కార్యాలయంలో సమర్పించాలనికలెక్టర్ సూచించారు. జులై 20న లాటరీ ద్వారా విద్యార్థులకు సీట్ల ఎంపిక చేయబడుతుందని, ఒక కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే ప్రవేశ అర్హత ఉంటుందని, మిగిలిన వివరాలకు జిల్లా షెడ్యూల్డ్‌కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం ఫోన్ నెంబర్ 9010136407, 9908261045లలో సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే సిఎం కెసిఆర్ లక్ష్యం



### - పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

అన్ని వర్గాల సంక్షేమమే సిఎం కెసిఆర్ లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 200 మంది నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్కె గార్డెన్‌లో గురువారం పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారి పూదరి చంద్రశేఖర్, పెర్క కనకయ్య, ఒమహమ్మద్ అజ్మత్, మామిడి శెట్టి తిరుపతి, ఎండి.మహమ్మద్, మామిడిపల్లి కనకయ్య, పెరిక రవి, ఎండి.యాకుబ్, ఎండి.తాజ్, పెండుర్తి వెంకన్న, బొమ్మగోని అరవింద్, ఎండి.ముబారక్, ఎండి.అంకూస్, ఎండి.హైదర్ అలీ, గడ్డం శంకర్, పెరిక లింగయ్యతోపాటు 200 మంది ఉన్నారు. అలాగే ఇదే వేదికగా ఎలిగేడు మండలం శివపల్లి గ్రామ నుంచి కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న సిఎం కెసిఆర్‌కు ప్రజలంతా తోడై ఉండాలని, యువత పార్టీలో చేరారని అన్నారు. రాష్ట్రంలో రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడమే కాకుండా చిన్న తరహా పరిశ్రమలు నడిచే విధంగా నాణ్యమైన విద్యుత్‌ను అందజేస్తున్న ఘనత బిఆర్ఎస్‌కు దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ జడల సురేందర్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, కౌనెసలర్లు పూదరి చంద్రశేఖర్, కొలిపాక శ్రీనివాస్, గాదె మాధవి, సాబీర్ ఖాన్, పెంచాల శ్రీధర్, పైడ రవి కుమార్, కొమిరిశెట్టి శ్రీకాంత్, ఖదీర్ ఖాన్, గొట్ట మహేష్, దేవనంది దేవరాజ్, బిఆర్ఎస్ నాయకులు గండు రంగయ్య, వైద్య శ్రీనివాస్, బంక అశోక్, కందుకూరి అనిల్, కుక్క కనకరాజ్ తదితరులున్నారు.

## ఓదార్చే మాటల కన్నా.. సహాయం చేసే చేతులు మిన్నా

### మరణించిన గురువు కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో 2000-09 సంవత్సరం దాకా ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పించిన స్తంభంపెల్లి గ్రామ వాసి భూపెల్లి విజయ్‌సార్ గురుకులంలో చదువుతున్న తన కుమార్తె చూడడానికి వెళ్లినా విజయ్‌సార్‌కు ఒక్కసారి గుండెనొప్పి రావడంతో కరీంనగర్‌లోని హాస్పిటల్‌కు 108 వాహనంలో తరలిస్తుండగా రైల్వే ట్రాక్ వద్ద సిగ్నల్ పడగా లేటు అవడంతో నొప్పి ఎక్కువ అవడం వల్ల హాస్పిటల్ చేరేసరికి ఈనెల 8 శనివారం రోజున మరణించారు. తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువు విజయ్ మరణానికి చింతిస్తూ రాఘవపట్నం గ్రామంలోని పూర్వ విద్యార్థులు,గ్రామస్తులు రూ.39 వేలు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల శ్రీకాంత్,కొత్త అశోక్,చింతల మహేష్,ఎలవేణి వెంకటేష్,తడవేణి వేణు,రసమళ్ల ప్రశాంత్,తునికి అనిల్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బిఆర్ఎస్ తప్పుడు ప్రచారం

### - ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బిఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఉచిత విద్యుత్ మీద చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తూ బిఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని నిరసిస్తూ గోదావరిఖని శారదానగర్ విద్యుత్ సబ్ స్టేషన్‌ను కాంగ్రెస్, ఐఎన్‌టియుసి నాయకులు గురువారం ముట్టడించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్ అమలు వైఎస్సార్ సిఎంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే జరిగిందని, కెసిఆర్ ఉచిత విద్యుత్‌ను అమలు చేయకపోగా విద్యుత్ పేరుతో కుంభ కోణాలు చేస్తున్నారని, లిక్కర్ కుంభ కోణం నుంచి బయట పడటానికి బిఆర్ఎస్ బిజెపితో అంతర్గత ఒప్పందం కుదిరిందని, రైతులకు అనేక సబ్సిడీ పథకాలు తీసివేసి రైతులను గోస పెడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ధర్మపురి, వంగ లక్ష్మిపతి గౌడ్, వికాస్ కుమార్ యాదవ్, వడ్డెపల్లి దాస్, రాజేందర్, ఆరెపల్లి శ్రీనివాస్, ఎట్టం క్రిష్ణా, సదానందం, అల్లావుద్దీన్, రాజయ్య, స్వప్న, శారద, జగన్మోహన్, గుడేటి శ్రీనివాస్, నాగరాజు తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకై ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదాల నివారణకై ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గురువారం రోడ్డు ప్రమాదాల నివారణకై తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందని పోలీస్ శాఖ ఎన్ని చర్యలు చేపట్టిన ప్రజలు కూడా భాగస్వాములు అయితేనే ప్రమాదాలను పూర్తిగా నివారించగలమని అన్నారు. రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా స్థాయిలో ఒక ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో డిస్టిక్ ట్రాఫిక్ అనాలసిస్ బ్యూరోని ప్రారంభించి ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ర్యాష్ డ్రైవింగ్, విత్ ఔట్ నెంబర్ ప్లేట్, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్, వాటిపై దృష్టి సారించాలని అన్నారు. గడిచిన ఆరు నెలల్లో జిల్లా వ్యాప్తంగా 4723 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందని మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైన వారిపై 304-2 ఐపిసి సెక్షన్ కింద కేసులు బుక్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాద నివారణ చర్యల్లో భాగంగా, ట్రాఫిక్ అవైర్‌నెస్ కోసం రోడ్డు సేఫ్టీ డిజిటల్ స్క్రీన్ కలిగిన బస్‌ను జిల్లా వ్యాప్తంగా ప్రదర్శనలు ఇస్తూ, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్లో స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్‌లో పట్టుబడిన వారిని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ప్రజలలో అవగాహన కల్పిస్తున్నాము. ఆటోస్టాండ్‌లో ఉన్న డ్రైవర్లకు నియమనిబంధనలు వివరించడం, కళాశాలలకు వెళ్లి విద్యార్థులతో మమేకమై పాటించాల్సిన నియమాలు వివరించడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. ఈ యొక్క సమావేశంలో డిఎస్పీలు రవీంధ్రకుమార్, శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ రఫీక్‌ఖాన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కళ్ళకు నల్ల గంతలు కట్టుకుని నిరసన తెలిపిన గ్రామపంచాయతీ కార్మికులు

జమ్మికుంట, ప్రభాత వార్త:

తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ సిఐటియు అనుబంధం జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో ఎంపిడివో అఫీస్ ముందు జరుగుతున్న సమ్మె గురువారానికి 8వ రోజుకు చేరకుంది. ప్రభుత్వ వైఖరీకి నిరసనగా పంచాయతీ కార్మికులు నల్ల గుడ్డలతో గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. దీక్షా శిబిరాన్ని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపారు. దీనిలో భాగంగా కార్మికుల సమస్యలు పరిష్కరించడకుండా గ్రామాలలో పోటీ కార్మికులనుపెట్టి పనిచేయించడం దుర్మార్గమైన చర్య అని కార్మికుల పట్ల తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఇది మంచిది కాదని వాసుదేవ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అశోక్, కార్యదర్శి రవీందర్, కార్మికులు సారయ్య, రమేష్, తిరుపతి, నాగరాజు, మొగిళి, రవి, సతీష్, 70 మంది కార్మికులు దీక్షలో పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కానిపర్తిలో తాళం వేసిన ఇంట్లో చోరీ

### - నాలుగు లక్షల మేర ఎత్తికెళ్లిన దొంగలు

జమ్మికుంట , ప్రభాతవార్త:



హుజురాబాద్ నియోజకవర్గంలోని కమాలాపూర్ మండలం కానిపర్తి గ్రామంలో బుధవారం రాత్రి ఇదే గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు శ్రీనివాస్ ఇంట్లో తాళం వేసి ఉండగా గుర్తు తెలియని దుండగులు, ఇంటి తాళాలు పగులగొట్టి బీరువాలోని రెండు లక్షల రూపాయల నగదు, లక్ష రూపాయల మేర బంగారం, 10వేల రూపాయల విలువ గల వెండి, ఇంట్లోని విలువైన వస్తువులను ఎత్తుకెళ్లినట్లు వైద్యుడు శ్రీనివాస్ గురువారం కమాలాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఈ మేరకు కమాలాపూర్ సిఐ సంజీవ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు విలేకరులకు తెలిపారు. శ్రీనివాస్ కుటుంబ అవసరాల కోసం మంగళవారం హైద్రాబాద్‌కు ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లిన దృష్ట్యా తాళం వేసిన ఇంటిని నిఘా వేసిన దుండగులు బుధవారం రాత్రే ఈ ఘటనకు పాల్పడడం పట్ల స్థానిక దొంగల పనే అయి ఉంటుందని గ్రామస్తులు వాపోతున్నారు. ఎదిఏమైనప్పటికి హుజురాబాద్ నియోజకవర్గంలోని పలు మండలాల పరిధిలో ఇప ్పటికే తాళం వేసి ఉంచిన ఇండ్లు దోపిడికి గురైయ్యాయి. కాగా కొద్ది రోజుల క్రితం జమ్మికుంట, హుజురాబాద్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాలలో ఒకే రోజు రాత్రి దొంగలు తాళాలు పగులగొట్టి సాక్షాత్తు స్వామి, అమ్మవార్ల విగ్రహాలపై ఉన్న బంగారు అభరణాలను దొంగలించగా వాటి ఆచూకి ఈరోజు వరకు ఎలాంటి అతిగతి లేదు. ఈ దొంగతనాలపై పోలీసులు నిఘా పెంచాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

## బెహరాన్‌లో నర్మాల వాసి ఆత్మహత్య

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఉపాధికై వెళ్లి బెహరాన్‌లో ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గంభీరావుపేట మండలంలో చొటుచేసుకుంది. మండల పరిధిలోని నర్మాల గ్రామానికి చెందిన గరిగంటి నర్సింహులు (40) వ్యక్తి బెహరాన్‌లో ఆత్మహత్యకు పాల్పడినట్లు గురువారం సమాచారం అందడంతో కుటుంభికులు భోరున విలపిస్తున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియకపోవడంతో గ్రామంలోని భూ వివాదమే కారణమన్నట్లుగా సోషల్ మీడియలో వైరల్ అయింది. బతుకుదెరువుకై 25 ఏళ్లుగా నర్సింహులు బెహరాన్‌లో పనిచేస్తున్నాడు. మృతునికి భార్య రాధ ముగ్గురు కుమార్తెలు కల్గివున్నారు. నర్సింహులు ఆత్మహత్య వార్త తెలియడంతో కుటుంభికులు రోదనలు మిన్నంటాయి. మృతదేహాన్ని స్వగ్రామానికి త్వరగా వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కుటుంభికులు కోరుతున్నారు.

## పోత్కపల్లిలో రైలు నుండి కిందపడి మహ్మద్ ఫైసల్ మృతి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పోత్కపల్లి రైల్వే స్టేషన్ వద్ద గురువారం ఉదయం 6.30 గంటలకు ముందు హైదరాబాద్ సైదాబాద్, మదన్నపేట్ నివాసి అయిన మహ్మద్ ఫైసల్ (22) ఏదో రైలు బండిలో సికింద్రాబాద్ నుండి హజరత్ నిజాముద్ధీన్ కు ప్రయాణం చేయుచుండగా మార్గమధ్యంలో పోత్కపల్లి రైల్వే స్టేషన్ వద్ద ప్రమాదవశాత్తుగా రైలు బండి నుండి కిందపడగా చనిపోయాడు. మృతునికి వివాహం కాలేదు అని మృతుని తండ్రి మహ్మద్ నౌషాద్ తెలిపాడు. ఈ కేసులు రామగుండం ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రైతులకు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

కోరుట్ల, ప్రభాతవార్త



ఇటీవల పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ దండగ, 3గంటల కరెంట్ చాలు అని రైతులను అవమానపరిచాడని, వెంటనే క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ పట్టణ, మండలాధ్యక్షులు అన్నం అనీల్, దారిశెట్టి రాజేష్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్‌లు అన్నారు. కోరుట్ల పట్టణ, మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎమె మ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన ఉంటూ రైతు సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ రైతులకు భరోసానిస్తే, కాంగ్రెస్‌పార్టీ రైతులను, ప్రజలను ముంచే కార్యక్రమ ఆలోచనలు చేయడం దారుణమన్నారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను యావత్ రైతాంగం గమనిస్తుందని, కాంగ్రెస్ నాయకులను రైతులు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మెన్ ఎలిశెట్టి భూమారెడ్డి, నాయకులు గుడ్ల మనోహర్, సంగ లింగం, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ఆడెపు మధు, ఫహీం, ప్రభాకర్, నాగభూషణం, లక్ష్మీనా రాయణ, రాజు, రాజమౌళి, నాగేశ్వర్‌రావు, గంగాధర్, కృష్ణ, అశోక్, రాజ్‌కుమార్, అతిక్, సురేందర్, కృష్ణ, నాగరాజు, అమీర్, ప్రశాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**మండలంలో...**

కోరుట్ల రూరల్ : పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు సరికాదంటూ మండలంలోని అయిలాపూర్ గ్రామంలో వరినాట్లు వేసి మహిళా రైతులు గ్రామ సర్పంచ్ రాధసందయ్య, ఎంపీటీసీ గంగాధర్‌ల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి, దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు విజయ్, దేవయ్య, అనంత స్వామి, వేణు, అంజయ్య, అనీల్ అధ్యక్షుడు నరేష్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నల్ల పోచమ్మ తల్లికి బోనాలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని 22వ వార్డులోని రాంనగర్ శ్రీలక్ష్మీ నరసింహాస్వామి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నల్ల పోచమ్మ తలి ్లకి, మహాలక్ష్మీ అమ్మవారికి, ఐదు చేతుల పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా కుల సంఘ సభ్యులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలను నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా ఆలయానికి వచ్చి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాడవేని నరేష్, గంగపుత్ర సంఘ అధ్యక్షుడు మాడవేని సురేష్, ఎల్ల నర్సయ్య, దేశవేని రాజు, గణేష్, రాజం, అశోక్, బాలయ్య గంగపుత్ర సంఘ యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీకి ఆర్థిక సహాయం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష సూచనల మేరకు జిల్లా పరిశ్రమ శాఖ,మెప్మా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ,కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల క్రమబద్ధీకరణ పథకం జగిత్యాల జిల్లాలో సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల ఏర్పాటుకు,ఆర్థిక సహాయం,మార్కెటింగ్,సబ్సిడీ తదితర అంశాలపై మెప్మా రిసోర్స్ పర్సన్‌లకు వర్క్ షాప్‌ను నిర్వహించారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా మానిటరింగ్ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ చిన్నతరహా ఆహార తయారీ నెలకొల్పుటకు ముందుకు రావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహాయం,సబ్సిడీ పొందవచ్చునని మహిళలు ఆర్థిక పురోగతి పొందగలరని ఇట్టి ఆహార సంస్థలు నెలకొల్పుటకు జిల్లా పరిశ్రమల శాఖ సహాయ సహకారాలు అందిస్తాయని,ధరఖాస్తులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.మెప్మా ఎప శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ మహిళ ఆర్థిక సాధికారతకు సూక్ష్మ ఆహార ఉత్పత్తి సంస్థలు దోహదపడుతాయని ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఆర్పీ వెంకటేష్,మెప్మా డిఎంసి సునీత,టిఎంసీ రజిత,సివో నాగరాణి,మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎల్.రమణ కుటుంబాన్ని పరామర్శించిన వినోద్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఇటీవల అనారోగ్యంతో మరణించిన కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ తండ్రి ఎల్జి రాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వినోద్‌కుమార్. ఎమ్మెల్యేలు డా.సంజయ్‌కుమార్,సుంకె రవిశంకర్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత,మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోకబాపు రెడ్డి జెడ్పి వైస్ చైర్మన్ హరి చరణ్‌రావు,సర్పంచులు,ఎంపిటిసిలు,ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత మహిళ దేవమ్మపై దాడి చేసిన సూరం నరేందర్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలో ఘోరం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన వాంకిడి దేవమ్మ భర్త రమేష్ వయస్సు 50 సంవత్సరాలు కులం మాదిగకు చెందిన మహిళకు గ్రామపంచాయితీ, ప్రభుత్వం ఇల్లు కట్టుకోవడానికి 1991 సంవత్సరంలో రెండు గుంటల భూమి కేటాయించింది.అక్కడ ఆ దళిత నిరుపేద కుటుంబం ఇల్లు కట్టుకొని జీవిస్తున్నారు.అక్కడే ఈ దళిత కుటుంబానికి సూరం నరేందర్ రెడ్డి రూపంలో ఒక పెను భూతంలా కులాన్ని వెంబడించింది. దేవమ్మ ఇంటి పక్కన నివాసం ఉంటున్న సూరం నరేందర్ రెడ్డి లంజే నువ్వు గాని నీ కుటుంబ సభ్యులు ఎవ్వరు నా ఇంటి వాకిలి వైపు రాకుడదని,నడవకూడదని ఉదయంలేవగానే మీ మొహాలు నాకు కనబడకూడదని బూతులుతిడుతూ నానా ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా ఒక రోజు రాత్రి 11 గంటల నుండి ఉదయం 2 గంటల వరకుబూతులు తిడుతూ నిన్ను చంపుతానని నా ఇంటి చుట్టూ గొడ్డలి పట్టుకొని చుట్టూ తిరుగుతూ భయ బ్రాంతులకు గురి చేసిన వైనం చోటు చేసుకుంది ఆయన వేదింపులు ,తాళలేక ఈ విషయాన్ని స్దానిక ఎల్ యండి పోలీస్ స్టేషన్‌లో తేది.01-07-2023 దరఖాస్తూ ఇవ్వగా ,రెండూ వారాలు గడుస్తున్న పోలీసులు సూరం నరేందర్‌రెడ్డిపై ఎఫ్ఐఆర్ ఫైల్ చేయాకుండా,ఎస్సీ,ఎస్టీ అట్రాసీటీ కేసు నమోదూ చేయకుండా కాలయాపన చేస్తున్నారని,న్యాయం కోసం పోలీసుల వద్దకు వెళితే న్యాయం చేయడం లేదని,ఈ కుటుంబానికి తెలంగాణ రాష్ట్రంలో దిక్కుఎవరని ,స్దానికులు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా ఆ దళిత కుటుంబానికి పోలీస్ డిపార్ట్‌మెంట్ ఎమ్మెల్యే స్పందించి వారికి అండగా నిలువాలని దళిత సంఘాలు కోరుతున్నాయి,లేని పక్షంలో న్యాస్దానాన్ని ఆశ్రయిస్తానని దేవమ్మ కోరింది. ఈ సందర్బంగా షెడ్యూల్ క్యాస్ట్సు అండ్ షెడ్యూల్ ట్రైబ్స్ ఆల్ ఇండియా రైట్స్ సొసైటీ జాతీయ అద్యక్షులు గడిప నాగయ్య మాట్లాడుతూ దళిత మహిళా వాంకిడి ధేవమ్మ కుటుంబాన్ని పోలీసులు సూరం నరేందర్ రెడ్డి చేసి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.




## టీ-హబ్, టీ-వర్క్స్, వి-హబ్‌ల సందర్శన

కోరుట్ల, ప్రభాతవార్త



మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థుల్లో మార్పు తీసుకురావడానికి మంత్రి కేటీఆర్ సహకారంతో కోరుట్ల పట్టణంలోని పలు డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న 150మంది విద్యార్థులను డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో టీ-హబ్, టీ-వర్ క్స్, వి-హబ్‌ల సందర్శనకు వెళ్లారు. సాఫ్ట్‌వేర్ రంగం మీద విద్యార్థులకు అవగాహన, పలు సూచనలిచ్చారు. తన స్వంత ఖర్చులతో హైదరాబాద్‌లోని టీ-హబ్, టీ-వర్ క్స్, వి-హబ్‌ల సందర్శనకు తీసుకెళ్లిన సంజయ్‌కుమార్ విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బీసీ యువజన సంఘ మండలాధ్యక్షునిగా చక్రపాణి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



బీసీ సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షుడు ఆర్.క్రిష్ణయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, ముల్క ప్రసాద్, బీసీ సంక్షేమసంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ సూచనల మేరకు బీసీ యువజన సంఘ మండల కార్యవర్గాన్ని నియమించారు. అధ్యక్షునిగా ఎదురుగట్ల చక్రపాణి, ఉపాధ్యక్షునిగా పోతవేని సురేష్, ప్రధాన కార్యదర్శిగా పెడిమల్ల శ్రీనివాస్‌లు నియమితులయ్యారు.

## ఉద్యమ కళాకారుడు సాయిచందు సంస్మరణ సభ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యమ కళాకారుడు సాయిచందు సంస్మరణ స్థానిక సి.ప్రభాకర్ గ్రంథాలయంలో స్వేచ్ఛ సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సాయిచందు తెలంగాణ ఉద్యమంలో ఆట, పాట, మాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచాడన్నారు. సాయిచందు విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార ్యక్రమంలో న్యాయవాది కోటగిరి వెంకటస్వామి, సేవా సంస్థ నిర్వాహకులు చెన్న విశ్వనాథం, రాస భూమయ్య, కొంతం రాజం, నెరేళ్ల శ్రీధర్, సుతారి రాములు, రాచకొండ పెద్దదేవన్న, నగేష్, దీపారాణి, దశరథం, గంగరాజం తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

**చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ మేడిపల్లి సత్యం**

కొడిమ్యాల,ప్రభాతవార్త : కొడిమ్యాల మండల కేంద్రంలో పారిశుద్ధ్య సిబ్బంది చేస్తున్న రాష్ట్ర వ్యాప్త సమ్మెలో గురువారం చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులపైన ప్రభుత్వం వివక్ష చూపుతుందని చాలీచాలని వేతనాలు ఇస్తూ మల్టీపర్పస్ పనులకు ఉపయోగించుకుంటున్నారని ఇచ్చే జీతం కూడా సరైన సమయంలో ఇవ్వడం లేదని,వారికి సరైన ఉద్యోగ భద్రత కూడా ఇవ్వడం లేదని,పారిశుద్ధ్య కార్మికులలో ఎక్కువ శాతం దళిత సామాజిక వర్గాల ప్రజలు పనిచేస్తున్నారని దళిత సమాజ హక్కులను తెరాస ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతి,హరితహారం లాంటి పథకాలలో కూడా పారిశుద్ధ్య సిబ్బంది చేసిన సేవల వల్లనే అవార్డులు వస్తున్నాయని ఈ అధికార పార్టీ నాయకుల వల్ల కాదని,గ్రామాలను పరిశుభ్రం ఉంచే పారిశుద్ధ్య కార్మికుల జీవితాలు స్వరాష్ట్రం సాధించుకున్న తరువాత కూడా ఇలాగే ఉండటం చాలా బాధాకరం అనివెంటనే మల్టీపర్పస్ విధానం రద్దు చేసి వారి ఉద్యోగాలను పర్మినెంట్ చేసి రూ.19,500ల కనీస వేతనం చెల్లించాలని ప్రతి కార్మికుడికి ఆరోగ్య భీమా పథకం అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణగౌడ్,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్‌రెడ్డి,వార్డు సభ్యులు చిలువేరి ప్రసాద్,మాజీ సర్పంచ్ వడ్లకొండ హన్మండ్లు,కట్ల చిరంజీవి,యూత్ కాంగ్రెస్ నాయకులు సాయి,గుండ్ల రంజిత్ పాల్గొన్నారు.

## తిమ్మాపూర్‌లో గోరింటాకు వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త :



ఆషాడ మాసం సందర్భంగా ధర్మపురి మండలం,తిమ్మాపూర్ గ్రామంలో ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో గురువారం గోరింటాకు వేడుకల్ని ఘనంగా నిర్వహించుకున్నారు.ఉదయం నెలలో మహిళలందరూ అమ్మవారికి పూజలు నిర్వహించారు.అనంతరం గోరింటాకు పెట్టుకొని వేడుకలు నిర్వహించారు.ఆషాడమాసంలో గోరింటాకు పెట్టుకుంటే ఎలాంటి చర్మవ్యాధులు సోకవని,అలాగే అన్ని విధాలుగా మంచి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాగలక్ష్మి,భాగ్యలక్ష్మి,సౌజన్య,లావణ్య,రమ,మల్లేశ్వరి,తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వం

కొడిమ్యాల,ప్రభాతవార్త : ప్రతిరోజు పారిశుద్ధ్య నిర్వహణలో పాలుపంచుకుంటూ గ్రామాల పరిశుభ్రతలో ప్రధాన పాత్ర వహిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం ధోరణి వహిస్తుందని కొడిమ్యాల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్ రెడ్డి విమర్శించారు.గురువారం కొడిమ్యాల మండల పరిషత్ కార్యాలయం వద్ద పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరసన దీక్ష సందర్శించి సంఘీభావం తెలిపారు.కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చిలువేరి ప్రసాద్,కాంగ్రెస్ నాయకులు ఎడమల జితేందర్‌రెడ్డి,గుండ్ల రంజిత్,శ్రీను,తదితరులు సంఘీభావం ప్రకటించారు.

## ఎమ్మెల్సీ ఎల్.రమణను పరామర్శించిన జగిత్యాల టిఎన్జీవోలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ తండ్రి ఎల్జి రామ్ ఇటీవల మరణించిన సందర్భంగా జగిత్యాల టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్,జిల్లా కార్యదర్శి నాగేంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో టిఎన్జీవోలు జగిత్యాలలోని వారి స్వగృహంలో కలిసి వారి తండ్రి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.వారి వెంట టిఎన్జీవో నాయకులు సాహెబ్‌బాబు,రవీంధర్,రాజేశం,మధుకర్,సుగుణాకర్,నగేష్ ఉన్నారు.

## ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా

జగిత్యాల,ప్రభాతవార్త : జగిత్యాల పట్టణంలోని 13వ వార్డులో నీటి సరఫరా జరుగకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా ఈ విషయాన్ని జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ దృష్టికి బిఆర్ఎస్ నాయకులు అస్గర్ మహమ్మద్ ఖాన్ తీసుకెళ్లారు.దీంతో వెంటనే స్పందించిన చైర్మన్ శ్రీనివాస్ కాలనీవాసులకు ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు.గురువారం కాలనీలో ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయించిన చైర్మన్ గోలి శ్రీనివాస్‌కు నాయకులు అస్గర్ మహమ్మద్ ఖాన్,కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## చైతన్య పాఠశాలలో ఘనంగా తెలంగాణ బోనాలు

జగిత్యాల,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాల పండుగ పురస్కరించుకొని స్థానిక కృష్ణనగర్‌లో గల చైతన్య పాఠశాలలో బోనాల ఉత్సవాలను గురువారం రోజున ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలతో,బోనాలతో విచ్చేసి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సచిన్ మాట్లాడుతూ ఈ బోనాల పండుగ వలన విద్యార్థులకు మన తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలు తెలుస్తాయని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సచిన్,కో ఆర్డినేటర్ కోటేశ్వర్‌రావు,డీన్ మురళీకృష్ణ,సిబ్యాక్ ఇంచార్జీ వంశీకృష్ణ,సిసిఏ ఇంచార్జీ పుష్పలత,విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిఆర్టీయు నేతలను ఘనంగా సన్మానించిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా సమగ్ర శిక్షలో కాంట్రాక్టు పద్దతిలో డాటా ఎంట్రీ ఆపరేటర్లు,ఎంఐఎస్‌లు,సిసిఓలు,ఐఇఆర్పీలు,ఏపివోలుగా నూతనంగా ఉద్యోగాలు పొందిన 16 మంది అభ్యర్థులు జగిత్యాల జిల్లా పిఆర్టీయు టిఎస్ అధ్యక్షులు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావులను గురువారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఆర్టీయు సంఘ బాధ్యులు,గత రెండు సంవత్సరాలుగా మా వెన్నంటే ఉంటూ ఉద్యోగ నియామక ప్రక్రియ వేగవంతం కావడంలో కీలక పాత్ర పోషించడం వల్లనే,సమగ్ర శిక్షలో వివిధ రంగాల్లో ఈరోజు ఉద్యోగాలు పొందడం జరిగిందని తెలియజేస్తూ,ఇందులో కీలక పాత్ర పోషించిన పిఆర్టీయు సంఘ బాధ్యులను సన్మానిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆనంద్‌రెడ్డి,ప్రశాంత్,గంగారెడ్డి,సృజన,సుమలత,తదితరులు పాల్గొన్నారు.

## విహెచ్‌పి సహ కార్యదర్శిగా గాజోజు సంతోష్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త : హైదరాబాద్‌లో విశ్వహిందూ పరిషత్ ప్రాంత రాష్ట్ర సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జగిత్యాల పట్టణానికి చెందిన గాజోజు సంతోష్‌కుమార్‌ను విశ్వహిందూ పరిషత్ జగిత్యాల జిల్లా సహ కార్యదర్శిగా రాష్ట్ర కార్యదర్శి పండరీనాథ్ నియమించారు.ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు సురేంధర్‌రెడ్డి,పదాదికారులు అందరూ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన జగిత్యాల విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్,మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు,జిట్టవేణి అరుణ్‌కుమార్,మామిడాల రాములు,గణపతి నరేంద్రరాజు,బిట్టు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలని ఎమ్మెల్యేను కలిసిన ఫీల్డ్ అసిస్టెంట్లు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేయుచున్న ఫీల్డ్ అసిస్టెంట్‌లను ఉద్యోగ భద్రత కల్పించాలని,నిత్యవసరాలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని,లిస్టులో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు కలిసి వినతిపత్రాన్ని అందజేసిన జగిత్యాల నియోజకవర్గ ఫీల్డ్ అసిస్టెంట్ల ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు.ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

## జ్యోతి హైస్కూల్‌లో ఓటు ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీలో గురువారం ఓటు యొక్క ప్రాముఖ్యత,ఎన్నికల పైన అవగాహన కల్పించడానికి విద్యార్థులకి స్టూడెంట్స్ రిప్రజెంటేటివ్ కౌన్సిల్ ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించారు.పాఠశాల స్థాయి నుండి మంచి పౌరులుగా,వారి బాధ్యతలను ఎలా నిర్వహించాలో తెలపడం దీని ముఖ్య ఉద్దేశ్యం,సాధారణ ఎన్నికల మాదిరి గానే వివిధ విభాగాలకు నామినేషన్లు స్వీకరించి,ఇతర విద్యార్థులను తమకు అనుకూలంగా ఓటు వేయమని అభ్యర్థించడానికి అవకాశం కల్పించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్‌రావు ఫలితాలని ప్రకటించారు.చీఫ్ ప్రిఫెక్ట్ ఎ.అభినవ్,ఎం.సాధ్వి,డిప్యూటీ చీఫ్ ప్రీఫెక్ట్ యశ్వంత్,నిధా ఆఫ్రీన్,స్పోర్ట్స్ సెక్రటరీ కల్చరల్ సెక్రటరీ డిసిప్లిన్ సెక్రటరీ,ప్రేయర్ కో ఆర్డినేటర్‌లుగా గెలుపొందిన విద్యార్థులకు బ్యాడ్జ్,లెటర్ ఫర్ అప్రూవల్ అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరిచరణ్‌రావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటే పునాది,ఒక దేశ,రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించడానికి ఓటు ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీధర్‌రావు,మౌనికరావు,అజితరావు పాల్గొన్నారు.

## పోచమ్మ బోనాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

జగిత్యాలబ్యూరో,ప్రభాతవార్త : జగిత్యాల పట్టణంలోని 1వ వార్డులో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పోచమ్మ బోనాలు కార్యక్రమంలో పాల్గొని బోనం ఎత్తుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కుసరి అనిల్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

## కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎలిగేడు సబ్స్టేషన్ వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. 24 గంటల విద్యుత్ పై రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించి టిఆర్ఎస్ ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు ఉపసర్పంచ్ కె. వెంకటేశ్వరరావు, మండల యూత్ అధ్యక్షుడు కోటగిరి శ్రీకాంత్, గ్రామశాఖ అధ్యక్షుడు రామచంద్రరెడ్డి, ఉపాధ్యక్షుడు ముంజంపల్లి మల్లేశం, పెద్ది శ్రీనివాస్, కమల శ్రీనివాస్, రమేష్, బాబు, సంపత్, గంధం విక్రమ్, రాజేశం, తిరుపతి, సంపత్, కొమురయ్య, రాజు, సమ్మయ్య, శంకర్, కరుణాకర్లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



తమ సమస్యల పరిష్కారం కోసం వారం రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. జీవో నెంబర్ 60 అమలు చేసి 18 వేల వేతనాలు చెల్లించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఎలిగేడు ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, ఉపసర్పంచ్ వెంకటేశ్వరరావు, రామచందర్‌రెడ్డి, పెద్ది శ్రీనివాస్, కోటగిరి శ్రీకాంత్, తిరుపతి, అమ్ముల శ్రీనివాస్, మల్లేశం, జానీ, విక్రములతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంహెచ్‌డి మండల అధ్యక్షుడు కవ్వంపల్లి కొండయ్య

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



మాదిగ హక్కుల దండోరా మండల అధ్యక్షుడుగా ఎలిగేడు గ్రామానికి చెందిన కవ్వంపల్లి కొండయ్యను నియామకం చేసినట్లు రాష్ట్ర కార్యదర్శి వరికిల్ల రాజయ్య ప్రకటించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కమిటీలను ప్రకటిస్తున్నామన్నారు. సంఘం బలోపేతం చేస్తూ మాదిగ హక్కుల కోసం పోరాడాలని సూచించారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఎంహెచ్‌డి మండల అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదర్శ పాఠశాలలో సీట్ల భర్తీకి ఆహ్వానం

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

మండలంలోని మల్యాల గ్రామ శివారులో ఉన్న ఆదర్శ పాఠశాలలో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 2023న20224 విద్యా సంవత్సరంలో ఆరవతరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు మిగిలిన సీట్లకు గాను అడ్మిషన్లు స్వీకరించబడును సీట్ల వివరాలకు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ను నెంబర్ 9912287417 సంప్రదించాలన్నారు.

# తెలంగాణ ప్రజల చేతిలో హస్తం పార్టీకి గుణపాఠం

**ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**

**సైదాపూర్, ప్రభాత వార్త:**



తెలంగాణ ప్రజల చేతిలో హస్తం పార్టీకి రాబోవు రోజుల్లో గుణపాఠం తప్పదని ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఎద్దేవా చేశారు. గురువారం అంబేద్కర్ చౌరస్తాలో టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బిఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ హజరై రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇప్పుడు రైతులకు 3 గంటల కరెంటు చాలు అన్నాడు... రాను రాను అన్ని సంక్షేమ పథకాలను బంద్ చేస్తడు.... అని రేవంత్ పై ఫైర్ అయ్యారు. రైతుల సంక్షేమం కోసం ఏనాడు ఆలోచించని కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసీఆర్ పాలనలో రైతులకు అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలను అధికారంలోకి వస్తే అందకుండా సంక్షేమ అభివృద్ధి ఫలాలను అధికారంలోకి వస్తే అందకుండా చేస్తామని అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సిఎం కేసిఆర్ రాష్ట్రంలోని పేదలు, రైతులు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సైదాపూర్ మండల ఎంపిపి తెలంగాణ రాష్ట్ర ఎంపిపిల ఫోరం అధ్యక్షులు సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, సైదాపూర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సోమారపు రాజయ్య, సింగిల్ విండో చైర్మన్ బిల్లా వెంకట్ రెడ్డి, సర్పంచులు శిరీష, ముకుంద రెడ్డి, ఎంపిటిసి సభ్యులు అనిత రవీందర్ రెడ్డి, నాయకులు బావు తిరుపతి, వీరారెడ్డి, పైడిపల్లి రవీందర్ గౌడ్, గౌరవేణి శంకర్, శివకుమార్, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తోటి ఆటో డ్రైవర్ కుటుంబానికి చేయూత

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ చిన్నిపెల్లి రాజు ఇటీవల పక్షవాతానికి గురై మంచానికి పరిమితం కాగా రాజు కుటుంబానికి మెట్టు మధుకర్ గురువారం నిత్యవసర సరుకులు అందజేశారు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి రాజు కుటుంబాన్ని ఆదుకోవాలని మధుకర్ కోరారు. సహాయం చేయాలనుకునేవారు రాజు ఫోన్ నెంబర్ 8978589427 కు ఫోన్ పే, గూగుల్ పే చేయగలరు.

## పంచాయతీ కార్మికుల భిక్షాటన

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



సమస్యలు పరిష్కరిచాలని కోరుతూ పంచాయతీ కార్మీకులు గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలో భిక్షాటన చేశారు. సమస్యల సాధనకై 8 వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా కార్మీకులు భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ కార్మీకులు ర్యాలీగా తరలివచ్చి మండల కేంద్రంలోని పలు వ్యాపార సంస్థల ద్వారా భిక్షాటన చేశారు. తక్షణం సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. భిక్షాటనలో భాగంగా మాజీ జడ్పీటీసీ, మా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు మల్లుగారి నర్సాగౌడ్ నిరవధిక సమ్మె దీక్షా శిభిరంలో పాల్గొని సంఘీభావం తెలుపుతూ వారికి తనవంతుగా రూ. 5 వేల ఆర్థీకసహాయాన్ని అందచేశారు. ఇట్టి కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు పంచాయతీ కార్మీకులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండల కేంద్రంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడాన్ని నిరసిస్తూ గురువారం యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పాలాబి ్షేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు హుస్సేన్, సీనియర్ నాయకులు రాజిరెడ్డి, మధుకర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, సంపత్, తిరుమలేశ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌స్టేషన్ల ఎదుట బీఆర్ఎస్ నాయకుల ధర్నా-బైఠాయింపు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైతాంగానికి అందిస్తున్న ఉచిత విద్యుత్‌ను అవహేళన చేస్తూ మాట్లాడిన పీసీసీ అధ్యక్షలు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసిస్తూ గంభీరావుపేట మండల బీఆర్ఎస్ నాయకులు గురువారం మండలంలోని పలు సబ్‌స్టేషన్ల ఎదుట ధర్నా రాస్తారోకో నిర్వహించి బైఠాయించారు. రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను ఉరితీసి అనంతరం దిష్టిబొమ్మను దగ్దంచేశారు. రేవంత్‌రెడ్డికి వ్యతీరేకంగా నినాదాలు చేశారు. పలువురు నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం కేవలం తెలంగాణలోని ముఖ్యమంత్రి కిసిఆర్ ప్రభుత్వమేనని అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలోని సబ్‌స్టేషన్ల ఎదుట నిర్వహించిన ధర్నా కార్యక్రమాలలో ఆయా గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గౌట్ ఓల్డ్ పాఠశాలలో వివిధ కార్యక్రమాలను దర్శించిన విద్యాశాఖాధికారి

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:**



గౌట్ ఓల్డ్ పాఠశాలలో జరుపుకుంటున్న ఆటలు, వివిధ కార్యక్రమాలను దర్శించుటకు జిల్లా విద్యాశాఖాధికారి విచ్చేసి, సానుకూలంగా స్పందించిరారు. సంబంధిత పీడీ దివాకర్ పిల్లలను జట్టుగా విభజించి, నియమ నిబంధనలను తెలియజేయు విధానాన్ని గమనించి సంతోషించారు. వరుస క్రమంలో నిలబడియున్న పిల్లలను ఉద్దేశించి ఆటలు వాటి ప్రాధాన్యతను తెలియజేశారు. ప్లిలలో గల ఉత్సాహాన్ని గమనించి వారిని అభినందించారు. కబడ్డీ, ఖోఖో తదితర ఆటల గురించి ప్లిలలతో చర్చించి తద్వారా శారీరక మానసిక వికాసము, ఆనందానుభూతులను తెలియజేసి, చాలా సేపు పిల్లలతో మమైకమై వారితో గడిపారు. అనంతరం పెండ్యాల మహేందర్ ప్రధానోపాధ్యాయులుని పాఠశాల గురించి తెలుసుకొని తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అరుణా దేవి, పీడీ దివాకరు, లింగారెడ్డి స్కూల్ ఆసిస్టెంట్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అడుగడుగునా గుంతలే.....దుమ్ముతో తిప్పలే...!

రామగిరి-ప్రభాతవార్త :



రామగిరి మండలంలోని రాజాపూర్ నుండి కల్వచర్ల వరకు ప్రదాన రహదారి సౌకర్యం పూర్తిగా దెబ్బ తినడంతో వాహనాదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డుపై ప్రయాణం చేస్తూ ప్రజలు నిత్యం ప్రత్యక్ష నరకం అనుభవిస్తున్నారు.ఓవైపు గుంతలు మరోవైపు దుమ్ము ఏర్పడడంతో ఈ రోడ్డు మీద ప్రయాణం చేయాలంటేనే ప్రజలు జంకుతున్నారు.మంథని నుండి పెద్దపల్లికి వెళ్ళే ప్రయాణికులు మరియు సింగరేణి కార్మికులు డ్యూటీకి వెళ్ళాలన్నా,ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళాలన్నా,ఇతరాత్ర పనులకు ఈ రోడ్డే ప్రదానం కాబట్టి నిత్యం ప్రయాణం చేయలేక నానా అవస్థలు పడుతున్నారు.అధిక బరువు తో ఇష్టా రాజ్యంగా ఇసుక లారీలు,ట్రాక్టర్లు అనుమతిని మించి దంచికొడుతున్న ట్రిప్పుల కారణంగా అడుగడుగునా దుమ్ముతో కూడిన గుంతలు ఏర్పడ్డాయి.అధికారుల పర్యవేక్షణ లోపంతో నాణ్యత లేని రోడ్ల కారణంగా ఇసుక లారీల దాటికి రోడ్డు పూర్తిగా చెడిపోయింది.రోడ్డు చెడిపోయి సంవత్సరాలు గడిచినా ఆర్అండ్బి అధికారుల స్పందన లేకపోవడంతో ప్రయాణికులకు నడుం నొప్పి తో పాటు తమ వాహనాలు చెడిపోతున్నాయని తీవ్ర అవేదనకు గురవుతున్నారు.ఇప్పటికైనా సంబధిత అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి ఆర్అండ్బి అధికారుల దృష్టికి తీసుకెళ్ళి ఇట్టి ప్రధాన సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేయాలని వేడుకుంటున్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి అమరవీరుల స్థూపం వద్ద గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ పూర్తి మద్ధతు తెలియజేస్తూ అనంతరం కార్మికులను ఉద్దేశించి జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న గ్రామ పంచాయతీ వర్కర్స్ అయినా కారోబార్, బిల్ కలెక్టర్స్, స్వీపర్లు, ఎలక్ట్రిషియన్స్, వాటర్ మెన్, డ్రైవర్స్ తదితరులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టి నిరవధిక సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించి, సమ్మె విరమింపజేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీలో పని చేస్తున్న సిబ్బంది మొత్తాన్ని పర్మినెంట్ చేయాలని, పిఆర్సిలో నిర్ణయించిన మినిమం బేసిక్ను వేతనంగా చెల్లించాలని, ఆలోపు జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15,600, బిల్ కలెక్టర్, కారోబార్లకు 19,500, కంప్యూటర్ ఆపరేటర్లకు 22,700 వేతనాలుగా నిర్ణయించాలన్నారు కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జి.జ్యోతి, కెవిపిఎస్జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి నవీన్, జిపి కార్మికులు ఖాజా, అనిల్, తిరుపతి తదితరులున్నారు.



# విద్యా రంగాన్ని విస్మరిస్తే కెసిఆర్కు తగిన గుణపాఠం తప్పదు

పెద్దపల్లి, ప్రభాతవార్త.




నిన్నటి రోజున వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బంద్ పిలుపులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా బంద్ నిర్వహిస్తున్న విద్యార్థి నాయకులను పలు చోట్లఅక్రమ అరెస్టులు, కొన్ని చోట్ల కార్పొరేట్ పాఠశాలలు భౌతిక దాడులు చేయడం సిగ్గు చేటని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలసాని లెనిన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీపల్లి రవీందర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేజీ టూ పీజి ఉచిత విద్య అందించాలని అన్నారు. పెండింగ్లో ఉన్న 5100 కోట్ల రూపాయల స్కాలర్ షిప్స్ తక్షణమే విడుదల చేయాలని, సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు మెస్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలని అన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలన్నారు.స కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు జిల్లాల ప్రశాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ స్టాలిన్, నాయకులు సాయిరాం, సుమన్, ఈదునూరి విజ్ఞాన్, శేఖర్, సాయి, ప్రశాంత్, అజయ్, రాహుల్, ప్రవీణ్ తదితరులున్నారు.

# రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమ కోసం కృషి చేస్తుందని బిఆర్ ఎస్ జిల్ల అధ్యక్షుడు అగయ్య అన్నారు.గురువారం పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వాఖ్యల పట్ల నిరసనగా బిఆర్ఎస్ అద్వర్యంలో నిరసన కార్యక్రమాలు అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించారు.ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం నాయకులు నిర్వహించారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ దేశంలోనే రైతుల సమస్యలను పరిష్కరించే ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. రైతుల పక్ష పాతి అని అన్నారు. రైతుబందు, రైతుభీమా వంటి పథకాలను అందిస్తు 24 గంటలు అందిస్తున్న ప్రభుత్వం అని అన్నారు. ఉచితంగా 24 గంటల కరెంటు పై అనుచిత వాఖ్యలు ఖడిస్తు దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగిందిన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, గూడురి ప్రవిణ్, బొల్లి రామ్మోన్, నర్సయ్య, నాయకులు పాల్గొన్నారు.

# రైతుల వ్యతిరేకి రేవంత్ రెడ్డి

శంకరపట్నం, ప్రభాత వార్త:



రైతుల వ్యతిరేకి రేవంత్ రెడ్డి అని, రాబోయే ఎన్నికల్లో రేవంత్ రెడ్డికి రైతులు తగిన గుణపాఠం చెప్తారని మండల టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట మైపాల్ అన్నారు. గురువారం తాడికల్ గ్రామంలో సబ్ స్టేషన్ వద్ద టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆదేశాలతో కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ.... రాష్ట్రంలోని రైతన్నలకు 24 గంటల కరెంటు అవసరం లేదని కేవలం 3 గంటల కరెంటును మాత్రమే ఇస్తే సరిపోతుందని తెలంగాణ రాష్ట్ర రైతన్నలను అవమాన పరిచారన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులకు సంక్షేమ పథకాలను అందజేస్తున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట మైపాల్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పల్లె సంజీవ రెడ్డి, నాయకులు కీసర సంపత్, కార్యకర్త మొలుగూరి శ్రీనివాస్, మూల రాజయ్య, బుద్ధార్తి సంపత్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# దళితుల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి

## -జడ్పీ అధ్యక్షురాలు న్యాలకొండ అరుణ

కోనరావుపేట,ప్రభాతవార్త



దళితుల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నాడని రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ అధ్యక్షురాలు న్యాలకొండ అరుణ అన్నారు. గురువారం కోనరావుపేట మండలంలోని మర్తన్పేట గ్రామంలో ఎస్సీ సంఘ భవన మిగులు పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఎస్సీ సంఘ భవనం మిగులు పనుల నిర్మాణానికి జడ్పీ నిధుల నుంచి రూ.3 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ మాత్రమే వారి అభివృద్ధితో పాటు సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంశీరావు,ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్యయాదవ్, సింగిల్విండో డైరెక్టర్ శ్రీనివాస్, కులపెద్దలు తదితరులు పాల్గొనానరు.

# బావుసాయిపేటలో పోడి చెత్త దొంగ

## -పట్టుకోని జరిమాన విధించిన పంచాయతీ కార్యదర్శి

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం బావుసాయి పేట గ్రామంలోని డంపింగ్ యార్డ్లో పోడి చెత్తను దొంగలించిన వ్యక్తిని పట్టుకోని జరిమాన విధించినట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ పేర్కొన్నారు. గ్రామ శివారులో ఉన్న పంచాయతీ డంపింగ్ యార్డ్లో ఉన్న పోడి చెత్తను దొంగలించిన మామిడిపల్లికి చెందిన రాజరాంకు జరిమాన రూ.3 వేలు విధించినట్లు ఆయన తెలిపారు. అలాంటి సంఘటనలకు పునరావృతం అయితే పోలీస్ కేసులు పెడతామని ఆయన హెచ్చరించారు.

# నేడు డిలక్స్ బస్సుల సర్వీసులు ప్రారంభం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల డిపో నుండి కరీంనగర్కు ప్రజల సౌకర్యాం డిలక్స్ బస్సులను అందుబాటులోకి తెవడం జరుగుతుందని అని డిపో మేనేజర్ మనోహార్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ నాన్ స్టాప్ బస్సులు 4 డిలక్స్ సర్వీసులను మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ ప్రారంభించడం జరుగుతుందని అన్నారు.పెద్దలకు 80రుపాయలు, పిల్లలకు 40 రుపాయలు అందుబాటులో టికెట్ ధరలు ఉంటాయిని తెలిపారు. సిరిసిల్ల నుండి ఉదయం 6గంటల నుండి సాయంత్రం 18.20 వరకు, కరీంనగర్ నుండి 7.15 నుండి రాత్రి 20.00 వరకు సర్వీసులు తిరుగుతాయిని అన్నారు. ప్రజలు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# జులై 15న ఇంటర్ మొదటి సంవత్సరం ఎస్సీ కేటగిరి సీట్లకు స్పాట్ అడ్మిషన్స్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

కరీంనగర్ రీజియన్లోని జగిత్యాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల్లో 2023-24 విద్యా సంవత్సరంనకు జులై 15న స్పాట్ అడ్మిషన్ కొరకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు టిఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్ జిల్లా సమన్వయ అధికారి ఎం.మంజూల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పాట్ అడ్మిషన్స్ కౌన్సెలింగ్ టిఎస్డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాల చింతకుంటలో బాలికలక, టిఎస్డబ్ల్యూఆర్సిఓఈ అలుగునూర్లో బాలురకు నిర్వహించనున్నట్లు, మార్చి 2023లో పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు జులై 15న ఉదయం 10గంటలకు సంబంధిత కళాశాలలో ఒరిజినల్ సర్టిఫికేట్స్తో హాజరు కావాలని తెలిపారు.

# పల్లె ప్రజలు ఆరోగ్యంగా ఉండాలి

**- చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ చైర్మన్ లక్ష్మీ నరసింహారావు**



**వేములవాడరూరల్, ప్రభాతవార్త :** గ్రామాల ప్రజలు ఆరోగ్యంగా ఉండడమే మా వైద్య విజ్ఞాన సంస్థ ముఖ్య ఉద్దేశ్యమని చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ చైర్మన్ లక్ష్మీనరసింహారావు అన్నారు. గురువారం వేములవాడ మండలం హన్మాజీపేట గ్రామంలో కరీంనగర్ చల్మెడ ఆనందరావు హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాస్పిటల్ చైర్మన్ చల్మెడ లక్ష్మీనరసింహారావు పాల్గొని మాట్లాడుతూ హన్మాజీపేట గ్రామంలో ఇప్పటికే ఆసుపత్రి వైద్యులు ఇంటింటా సర్వే నిర్వహించారని, ఇందులో కొంతమంది ప్రజలు బీపీ షుగర్‌తో బాధపడుతున్నారని అలాగే మరికొంతమంది కంటి సమస్యలు గుండె సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించామని అన్నారు. ఆపరేషన్ సర్జరీలు అవసరం ఉన్న వ్యక్తులను బస్‌లో చల్మెడ హాస్పిటల్ కరీంనగర్‌కి పంపించి ఉచితంగా చికిత్స అందిస్తామన్నారు. రాజకీయాల కోసం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం లేదని ప్రజలకు ఉచితంగా వైద్యం అందించాలని వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎప్పుడూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్పోరేట్ ఆసుపత్రిలాగా డబ్బులు కూడబెట్టుకోవడానికి రాలేదని, ప్రజలకు మావంతు సేవ చేయడానికి వచ్చామన్నారు. ఇంటింటా సర్వేలో భాగంగా 2 వేల మందికి పరీక్షలు నిర్వహించగా, ఇందులో 350 మందిని గుర్తించి ఉచిత క్యాంపులో వారికి మందులు పంపిణీ చేశారు. 120 మందికి సర్జరీలు, ఆపరేషన్లు అవసరమని వైద్యులు నిర్ధారించి, వారిని కరీంనగర్ చల్మెడ ఆసుపత్రికి పంపించడం జరుగుతుందన్నారు. వీరందరికీ ఉచితంగా ఆపరేషన్లు సర్జరీలు మందులు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భర్త జంకె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ తీగల రవీందర్‌గౌడ్, వేములవాడ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రతి ఇంటికి సంక్షేమ పలాలు అందిస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ అని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి అన్నారు.గురువారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 3,4,5 వార్డులలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం,బూత్ కమిటి నియామకల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ అద్యక్షుడు మాట్లాడుతూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ అన్ని స్థాయిలో ఎన్నికలో విజయం సాధించడం జరిగిందని అన్నారు.రాబోయే ఎన్నికల్లో పార్టీ శ్రేణులు ఇంటింటి బిఆర్ఎస్ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని తెలియాజేయాలని అన్నారు. అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలను అందజేసేల చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతు బీమా, రైతు బందు, నేతన్న భీమా,కళ్యాణ లక్ష్మి, కేసిఆర్‌కిట్, అమ్మఒడి, న్యూట్రిషన్లు కిట్లు బతుకమ్మ చీరలు వంటి సంక్షేమ పథకాలు దేశంలో ఏ ప్రభుత్వం అందజేయడం లేదని ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ సమావేశంలో టిఎస్‌పిటిడిసి చైర్మన్ గూడురి ప్రవిణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అకునూరి శంకరయ్య, గడ్డం నర్సయ్య, నాయకులు బొల్లి రామ్మోన్, మామిడాల కృష్ణ, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, దేవదాస్, అరుణ, వనజ, సత్తార్, మ్యాన రవి, భూమయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల నిర్మూలనపై అవగాహన సదస్సు



**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇల్లందకుంట వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్ ఆధ్వర్యంలో ఇల్లందకుంట రైతు వేదికలో గురువారం ఈనెల 20న జరగబోయే జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంపై ఆశా కార్యకర్తలకు, ఆరోగ్య కార్యకర్తలకు, అంగన్‌వాడీ టీచర్స్‌కు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు, జూనియర్ కాలేజీల లెక్చరర్లకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో డాక్టర్ తులసీదాస్ మాట్లాడుతూ 1 నుండి 19 సంవతన్సరాల లోపు పిల్లలందరికి ఆల్బెండజోల్ మాత్ర మింగించాలని సూచించారు. పిల్లలలో నులి పురుగుల వలన పౌష్టికాహార లోపం, రక్తహీనత, అలసట, ఏకాగ్రత లోపించటం, శారీరక ఎదుగుదల లోపం, మానసిక అభివృద్ధిలో మందకొడి వంటి లక్షణాలు ఉంటాయన్నారు. పిల్లల ఆరోగ్య దృష్ట్యా, పిల్లల ఎదుగుదల కొరకు సంవత్సరంలో 6 నెలలకు ఒకసారి అంగన్‌వాడీ స్కూల్స్‌లో, ప్రభుత్వ పాఠశాలలలో, కళాశాలలలో, గ్రామాలలో నులి పురుగుల నిర్మూలనా కార్యక్రమాలను చేపడతామన్నారు. 1 నుండి 2 సంవతన్సరాల వయస్సుగల పిల్లలకు ఆల్బెండజోల్ సగం మాత్ర, 3 నుండి 19 సంవతన్సరాల వయస్సుగల పిల్లలకు ఆల్బెండజోల్ 400 ఎమ్‌జి మాత్ర వేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రత గురించి బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన చేయవద్దని, చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలని, మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలని, పండ్లు, కూరగాయలను శుభ్రమైన నీటితో కడగాలని, స్వచ్ఛమైన నీటిని త్రాగాలని సూచించారు. అలాగే పిల్లల చేతిగోళ్ళు శుభ్రంగా, చిన్నవిగా ఉంచుకొని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని హెల్త్ ఎడ్యుకేటర్ ఏ.మోహన్‌రెడ్డి తెలియజేశారు. ఈనెల 20న నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో పిల్లలకు మాత్రలు వేయబడునని, ఆరోజు తప్పి పోయిన పిల్లలకు జూలై 27న ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందన్నారు. కావున ఈ కార్యక్రమాన్ని వినియోగించుకొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అఖిల్‌కుమార్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ వి.శ్యామల, హెల్త్ ఎడ్యుకేటర్ ఏ.మోహన్‌రెడ్డి, ఐసిడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, హెల్త్ సూపర్‌వైజర్ అనిత, మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై 2 వేల మందితో వేములవాడలో ధర్నా

**- బిఆర్ఎస్ పార్టీ రైతుల పార్టీ**

**- వ్యవసాయం దండగ నుండి పండుగ చేసిన కేసీఆర్**

**- ఉచిత నిరంత విద్యుత్ కేసీఆర్ రైతులకు ఇచ్చిన హక్కు**

**- శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు**



**వేములవాడ, ప్రభాతవార్త :** ఉచిత కరెంటుపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటిఆర్ పిలుపు మేరకు గురువారం శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు ఆధ్వర్యంలో తిప్పాపూర్ బ్రిడ్జి వద్ద 2 వేల మందితో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాకముందు తీవ్రమైన సంక్షోభంలో వ్యవసాయం ఉండి, దుబాయ్, మస్కట్, బొంబాయిలాంటి దేశాలకు, రాష్ట్రాలకు వలసపోయిన పరిస్థితి నుండి మూడు పంటలకు సాగునీరు అందించి వ్యవసాయాన్ని పండుగ చేసింది ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. 2014 కంటే ముందు మీ పది సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో ఒక్క ఎకరాకు కూడా కొత్త ఆయకట్టు ఇవ్వలేదని, 52 వేల ఎకరాలకు సాగునీరు అందించిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమైతే కాంగ్రెస్ నాయకులు వైయస్సార్ పేరు చెబుతున్నారన్నారు. ఇదే విషయంపై మంత్రి హరీష్‌రావు సవాల్ విసిరితే ఇప్పటికీ మీ నాయకులు జవాబు ఇవ్వలేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి రైతులందరూ కూడా సుభిక్షంగా ఉన్న సమయంలో మూడు గంటల కరెంటు సరిపోతుందనడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అరుణ రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి రాజు, సెస్ చైర్మన్ చిక్కాలర ఆమారావు, టెక్స్‌టైల్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, జగిత్యాల జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు 24గంటల త్రి ఫేస్ కరెంట్ ఎక్కడ ఇస్తున్నారో ఎమ్మెల్యే దాసరి సమాధానం చెప్పాలి

**- తొమ్మిది సంవత్సరాల సిఎం కెసిఆర్ పాలనలో విద్యుత్‌పై 60 వేల కోట్ల అప్పులు**

**- టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** రైతులకు 24గంటల త్రి ఫేస్ కరెంట్ ఎక్కడ ఇస్తున్నారో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సమాధానం చెప్పాలని టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ప్రశ్నించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి యుఎస్‌ఎలో ప్రవాస భారతీయుడు మీ కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వస్తే 24గంటలు కరెంట ఇవ్వగలుగుతారా అని అడిగిన ప్రశ్నకు బదులుగా తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్, తెలంగాణలో బిఆర్ఎస్‌ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 9 సంవత్సరాలలో విద్యుత్ సప్లైపై 60వేల కోట్ల అప్పులు చేసి రైతులకు ఇప్పటి వరకు కూడా 24గంటల కరెంట ఎక్కడా కూడా రావడం లేదు అనే అంశాన్ని రేవంత్‌రెడ్డి చెప్పడం జరిగిందని, రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరించి బిఆర్ఎస్ నాయకులు అవాక్కులు, చెవాకులు పేలుతున్నారని అన్నారు. పగటి వేషాలు ప్రజలందరూ గమనిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో పలుమార్లు కరెంట్ బంద్ అవుతుందని, మీరు కరెంట్ ఎక్కడ ఏ ఊరిలో ఇస్తున్నారో చెప్పాలని, రాష్ట్రంలో పెద్దపల్లి నియోజక వర్గంలో ఏ గ్రామానికైనా పోదామని, ఏ ఒక్క రైతును అయినా అడుగుదామని, రైతులకు 24గంటల 3 ఫేజ్ కరెంట్ ఎక్కడ ఇస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నువ్వు ఏ మొహం పెట్టుకొని పెద్దపల్లి కమాన్ దగ్గర ధర్నాలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కరెంట్ ఇవ్వరు మోసం చేస్తున్నారని ఏ మోహం పెట్టుకొని చెప్పావని, అసలు పెద్దపల్లి నియోజక వర్గంలో 24గంటల కరెంట్ ఎక్కడ వస్తుందో నీకు తెలుసా, నీకు రైతుల గురించి, వారి సమస్యల గురించి అవగాహన ఉందా అని ప్రశ్నించారు.రాష్ట్రంలో పెద్దపల్లి నియోజక వర్గంలో సాయంత్రం 54గంటలకు త్రీ ఫేజ్ కరెంట్ పోతే పొద్దున వస్తుందని, మీరు రైతులకు ఇచ్చే కరెంట్ 8 నుంచి 10గంటల కన్నా ఎక్కువ రావడం లేదని అనా న్నరు. మనోహర్ రెడ్డి నవ్వు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసేటప్పుడు నీకు అవగాహన ఉండాలి కదా గతంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చిందని సాక్షాత్తు ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా చెప్పారని, మీరు నిన్న ధర్నాలు ఎందు కోసం చేసారో తెలుసా నీకు తెలియకుంటే మీ పార్టీలో ఉన్న కార్యకర్తలను రైతులను ఒక్కసారి అడిగి తెలుసుకో అని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నాణ్యమైన కరెంట్ ఇస్తుందని, రైతులకు అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ సమావేశంఓల నాయకులు వేముల రామ్మూర్తి, భూషణవేణ సురేష్ గౌడ్, కడార్ల శ్రీనివాస్, అంతటి అన్నయ్య గౌడ్, గోపగాని సారయ్య గౌడ్, మినుపాల ప్రకాష్ రావు, నూగిళ్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, సయ్యుద్ మస్రత్, తూముల సుభాష్, బొడ్డుపల్లి శ్రీనివాస్, ఎండి.సర్వర్ ఫాషా, కొమ్మ శ్రీనివాస్, కరెంగుల రమేష్, బొంకూరి అవినాష్, కట్కూరి సుధాకర్ రెడ్డి తదితరులున్నారు.



# తెలంగాణపై ఆంధ్ర నాయకులు విషం చిమ్ముతున్నారు

మొదటి పేజి తరువాయి..



**కరీంనగర్ ప్రభాతవార్త:** గురువారం కరీంనర్‌లోని కరీంనగర్ సర్క్యూట్ హౌజ్‌లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. విద్యావ్యవస్థలో తెలంగాణ కేరళను మించిపోయిందని, తెచ్చుకున్న తెలంగాణలో ఆంధ్ర నాయకులు విషం చిమ్ముతున్నారని, అప్పటి కాంగ్రెస్ నాయకులే ఇప్పటి వైఎస్సార్ సిపి మంత్రులని, బోత్స సత్యనారాయణ విద్యా వ్యవస్థపై కామెంట్ చేశారు. కేంద్ర ప్రభుత్వమే తెలంగాణలో విద్యా విధానం బాగుందని మెచుకున్నారని, ఉమ్మడి రాష్ట్రంలో గురుకులాలు లేవన్నారు. 298 గురుకులాలు మాత్రమే ఉండేవని, ఉమ్మడి రాష్ట్రంలో విద్యా వ్యవస్థ సరిగా లేదన్నారు. ఇప్పుడు తెలంగాణలో 1009గురుకులాలు ఉన్నవి 6,75,00 మంది విద్యార్ధులు చదువుతున్నారు. ఒక్కొక్క విద్యార్థిపై రూ.లక్ష ఖర్చు తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. ఎపీలో 308 గురుకులాలు మాత్రమే ఉన్నవి. 25000 మంది విద్యార్ధులు మాత్రమే గురుకులాలలో చదువుతున్నారని, బోత్స సత్యనారాయణని తలకాయ ఎక్కడ పెట్టుకుంటావని, తప్పు జరిగితే మా ముఖ్యమంత్రి పబ్లిక్ కమీషన్‌లో అవకతవకలు జరిగే దొంగలని దొరకవట్టిరారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు ఉద్యోగాలు అమ్ముకున్న చరిత్ర మీదని, తెలంగాణ రాష్ట్రం సిద్దించక ఆంధ్ర వారి కన్ను తెలంగాణ మీదనే ఉన్నది. తెలంగాణతో మీకేమి పని అని అన్నారు. తెలంగాణలో పైరవీలకి తావు లేదని, ఆంధ్ర నాయకులు మీ విద్యా విధానం చూసి సిగ్గుతో తలవంచుకోవాలని, దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో తెలంగాణ ఉందని తెలియజేశారు.

# కరీంనగర్ రీజియన్ విలేజ్ బస్ ఆఫీసర్ల శిక్షణా శిబిరం ప్రారంభం



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వి.సి.పజ్జనార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జూన్ 9న ప్రారంభంమైన విలేజ్ బస్ ఆఫీసర్స్ ప్రోగ్రాంలో భాగంగా రీజియన్‌లోని 11 డిపోల పరిధిలో ఎంపిక చేయబడిన విలేజ్ బస్ ఆఫీసర్లకు తగు శిక్షణ నిచ్చుటకు గాను సంస్థ ఏరాప్టఉ చేసిన శిక్షణా శిబిరము గురువారం కరీంనగర్ జోనల్ వర్క్ షాప్ ప్రారంభించబడింది. ఈ శిబిర పరిశీలకులుగా ఆర్టీసీ బస్ భవన్, హైదరాబాద్ నుండి వచ్చిన ఖుస్రో షా ఖాన్, చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ విలేజ్ బస్ ఆఫీసర్లు ప్రజలకు, ఆర్టీసీకి వారధిలా పనిచేసి సంస్థకు పూర్వవైభవం తీసుకురావాలని అన్నారు. కరీంనగర్ రీజనల్ మేనేజర్ సుచరిత మాట్లాడుతూ.. గ్రామణ ప్రాంతాలకు ఆర్టీసీ సేవలను మరింత చేరువ చేయడానికి విలేజ్ బస్ ఆఫీసర్లు వ్యవస్థ పనిచేయాలన్నారు. ఆర్టీసీ సేవలు, పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. ఈ శిక్షణ శిబిరంలో రాజరాజేశ్వర డిగ్రీ కళాశాల లెక్చరర్ సతీష్ శిక్షణనిస్తూ విలేజ్ బస్ ఆఫీసర్లు ముఖ్యంగా గ్రామీణ యువతతో మమేకమై ఎప్పటీకప్పుడు చరవాణి ద్వారా గాని వ్యక్తిగతంగా గాని సంస్థ కల్పిస్తున్న రాయితీలు, పథకాలను వారికి వివరించాలని, తద్వారా గ్రామీణ యువత ఆర్టీసీ వైపు ఆకర్షితులవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో హాజరైన వీబీఓలను ఉద్దేశించి ఎన్.చందర్‌రావు, డిపూట్యీ రీజనల్ మేనేజర్, కరీంనగర్, ఎం.చంద్రయ్య, పర్సనల్ ఆఫీసర్ కరీంనగర్ డిపో మేనేజర్, కరీంనగర్ 2 మల్లయ్య, టి.శ్రీనివాస్ డిపో మేనేజర్, మంథనిలు మాట్లాడుతూ.. సంస్థ సేవలను ప్రజలలోకి తీసుకురావాల్సిన అవశ్యతకను పీడీఓలకు వివరించారు. ఈ శిక్షణా శిబిరానికి అన్ని డిపోల నుండి 60 మంది విలేజ్ బస్ ఆఫీసర్లు హాజరయ్యారు.

# గౌట్ ఓల్డ్ పాఠశాలలో వివిధ కార్యక్రమాలను దర్శించిన విద్యాశాఖాధికారి

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** గౌట్ ఓల్డ్ పాఠశాలలో జరుపుకుంటున్న ఆటలు, వివిధ కార్యక్రమాలను దర్శించుటకు జిల్లా విద్యాశాఖాధికారి విచ్చేసి, సానుకూలంగా స్పందించిరారు. సంబంధిత పీడీ దివాకర్ పిల్లలను జట్టుగా విభజించి, నియమ నిబంధనలను తెలియజేయు విధానాన్ని గమనించి సంతోషించారు. వరుస క్రమంలో నిలబడియున్న పిల్లలను ఉద్దేశించి ఆటలు వాటి ప్రాధాన్యతను తెలియజేశారు. ప్లిలలో గల ఉత్సాహాన్ని గమనించి వారిని అభినందించారు. కబడ్డీ, ఖోఖో తదితర ఆటల గురించి ప్లిలలతో చర్చించి తద్వారా శారీరక మానసిక వికాసము, ఆనందానుభూతులను తెలియజేసి, చాలా సేపు పిల్లలతో మమైకమై వారితో గడిపారు. అనంతరం పెండ్యాల మహేందర్ ప్రధానోపాధ్యాయులుని పాఠశాల గురించి తెలసుకొని తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అరుణా దేవి, పీడీ దివాకరు, లింగారెడ్డి స్కూల్ ఆసిస్టెంట్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రేవంత్‌రెడ్డి ముక్కు నేలకు రాసి రైతులకు క్షమాపణ చెప్పాలి

**- మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివిఆర్**
**- మానకొండూర్‌లో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ ఉరితీత**

**మానకొండూర్, ప్రభాతవార్త :** టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహం ఎదుట రోడ్డుపై ముక్కు నేలకు రాసి రాష్ట్ర రైతులకు తక్షణమే క్షమాపణ చెప్పాలని రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్,మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు డిమాండ్ చేశారు. గురువారం బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మానకొండూర్ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను ఉరితీసీ, పల్లెమీద బస్టాండ్ వద్ద దీక్ష చేపట్టి బిఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన నిరసన దీక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు పాల్గొని మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతుల పక్షాన చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం అమలు చేసిన పథకాలను రేవంత్‌రెడ్డి రద్దుచేయాలని మాట్లాడడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు కరెంటులేక అరగోసపడినారని ఆరోపించారు. రైతుల ద్రోహి రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. రైతుల సంక్షేమం కోసమే తెలంగాణ ఉధ్యమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టి రాష్ట్రాన్ని తీసుకువచ్చారని తెలిపారు. రేవంత్‌రెడ్డి బ్రోకర్ రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి తక్షణమే రాష్ట్ర రైతులకు, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు క్షమాపణ చెప్పకుంటే గ్రామాలలో అడుగుపెట్టనివ్వమన్నారు. రేవంత్‌రెడ్డికి రైతుల పట్ల వ్యవసాయం పట్ల అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పేంతవరకు టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు, ధర్నాలు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ పృథ్వీరాజ్, ఉపసర్పంచ్ నెల్లి మురళి, రామంచ గోపాల్‌రెడ్డి, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, నల్ల గోవిందరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ప్రదీప్‌రావు, యాదగిరి, మైపాల్‌రెడ్డి, గంప వెంకన్న, నియోజకవర్గస్థాయి మండలాల అధ్యక్షుడు, బిఆర్ఎస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.






## ఆర్ఓబిపై బిఆర్ఎస్‌వి నీతిమాలిన రాజకీయాలు

**- కేంద్రం సొమ్ముతో ఆర్ఓబి నిర్మాణం నేపడితే నయా పైసా పెట్టని బిఆర్ఎస్ నోకులు పడుతుందని**
**- ఎంపీ బండి సంజయ్ కృషి ఫలితంగానే ఆర్ఓబి నిర్మాణం**
**- ఎంపీ బండి సంజయ్ అందుబాటులో లేని సమయం చూసి శంకుస్థాపన చేస్తారా?**
**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణం తీగలగుట్ట పల్లి వద్ద రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వ సేతు బంధు పథకం ద్వారా సుమారు 126.74 కోట్ల నిదులతో చేపడుతుంటే ఇన్నాళ్లు ఆర్వోబిని నిర్లక్ష్యం చేసి, గాలికి వదిలేసి నయా పైసా పెట్టని బిఆర్ఎస్ ప్రభ/త్వం సోకులు పడుతుందని, ఆగ మేఘాల మీద 200 కోట్ల పైచిలుకు నిధులు వెచ్చించి తీగల బ్రిడ్జి నిర్మాణం చేసిన కేసీఆర్ ప్రభుత్వానికి, తొమ్మిదేళ్లుగా ఆర్ఒబి నిర్మాణం ఎందుకు చెపట్టలేదో సమాధానం చెప్పకుండా, నేడు ఆర్ఒబి తమ ఘనత అన్నట్టు ప్రకటనలు, శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టడం సిగ్గుచేటని, ఆర్ఒబి నిర్మాణం కోసం అహర్నిశలు కష్టపడిన ఎంపీ బండి సంజయ్ కుమార్ అందుబాటులో లేని సమయంలో శంకుస్థాపన నిర్వహించడం బిఆర్ఎస్ నీతిమాలిన రాజకీయాలకు నిదర్శనంగా నిలుస్తాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు. గురువారం కరీంనగర్‌లోని తీగలగుట్ట పల్లి వద్ద ఆర్ఒబి నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వ సేతు బంధు పథకం నిధులు ద్వారా చేపడుతున్నందున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రైల్వే మంత్రి అశ్విన్‌కుమార్, ఎంపీ బండి సంజయ్‌కుమార్‌కి బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఎంపీ బండి సంజయ్‌కుమార్ అందుబాటులో లేని సమయం చూసి శంకుస్థాపన చేయడం ఏంటని మండిపడ్డారు. జిల్లా అధికార యంత్రాంగం కూడా ప్రభుత్వం చెప్పినట్టే నడుచుకుంటుందనే విషయం స్పష్టంగా అర్థమవుతుందని, ఎంపీ అందుబాటులో లేనప్పుడు ఆగమేఘాల మీద శంకుస్థాపన చేర్పాటు చేయడం, తగిన సమాచారం ఇవ్వక పోవడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నింఆచరు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, స్థానిక బీజేపీ ఎంపీ బండి సంజయ్‌కుమార్ శ్ర ఫలితంలో ఆర్ఒబి నిర్మాణం జరుగుంతుంటే బిఆర్ఎస్ సోకులు పడుతూ దుర్మార్గపు దౌర్భాగ్యపు రాజకీయాలు చేస్తుందని ఆయన దుయ్యబట్టారు. ఆర్ఒబి నిధుల విషయంలో మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ అవగాహన ఉండి మాట్లాడుతున్నారా లేక అవగాహన రాహిత్యంతో మట్లాడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. కేంద్ర ప్రనభుత్వం నిధులతో ఆర్ఒబి నిర్మాణం చేపడితే తెలంగాణ ప్రభుత్వం ఈ విషయంలో ఉద్దరించినట్టు ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో పనులు జరుగుతున్నట్టు శిలాఫలకం ఏర్పాటు చేయడం సిగ్గుచేటన్నారు. అంటే దీని వెనకాల ఉన్న దుర్దేశాలు, ఆంతర్యం ఏంటో ప్రజలంతా గ్రహించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. బిఆర్ఎస్ నేతలకు దమ్ముంటే ఆర్ఒబి నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వ నిధులు వాటా గురించి బహిరంగ ప్రకటన చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కళ్లెం వాసుదేవ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్, నాయకులు గుర్రాల వెంకట్‌రెడ్డి, మాడ వెంకటరెడ్డి,, బొంతల కళ్యాణ్ చంద్ర, దుబాల శ్రీనివాస్, కటకం లోకేష్, బల్బీర్ సింగ్, కార్పొరేటర్లు కొలగాని శ్రీనివాస్, కచ్చు రవి, ఆనంద్, జితేందర్, మర్రి సతీష్, నాగసముద్రం రపవీణ్, అన్నాడి రాజిరెడ్డి జాడి బాల్ బ్రిడ్జి రతన్ తదితరులు పాల్గొన్నారు.

## భగవతిలో చదరంగ విజేత

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** యొనైటెడ్ వరంగల్ చెస్ అకాడమీ, వరంగల్ వారు నిర్వహించిన అండర్ -13 చదరంగ పోటీలలో భగవతి పాఠశాలకు రెండవ తరగతి విద్యార్థి మాస్టర్ కె.ఈశాంత్ ఆసయి పాల్గొనగా మొదటి బహుమతి గెల్చుకుని తన ప్రతిభను చాటాడు. ఇందుకు గాను పాఠశాల చైర్మన్ రమణారావు, ఈశాంత్‌సాయికి ప్రత్యేక అభిందనలు తెలియజేస్తూ అలాగే మరిన్ని విజయాలను సాధించాలని ప్రోత్సహించారు.



# పురుడు పోసుకున్న ఓదెల గ్రామం కుల సంఘాలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో రాజకీయాలకు అతీతంగా వివిధ కుల సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఆత్మీయ సమ్మేళన సమావేశాన్ని గౌడ సంఘం రాష్ట్ర నాయకులు ఓదెల గౌడ సంఘం అధ్యక్షులు పచిమట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం మారుతి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి మార్కెట్ కమిటి డైరెక్టర్ బుద్దే కుమారస్వామి సన్మానించారు. అదే విధంగా వివిధ కుల సంఘాల అధ్యక్షులను, ఉపాధ్యక్షులను సలహాదారులను అలాగే పాత్రికేయ మిత్రులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... కుల సంఘాలలో సమస్యలు ఉంటే వాటి పరిష్కారాన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో పరిష్కరించుకోవాలని వివిధ కుల సంఘాల కమీటీలు ప్రత్యేక శ్రద్ధతో ఎవరికి అన్యాయం జరగకుండా ప్రతి సమస్యను గ్రామంలోనే పరిష్కరించాలని గ్రామంలో ఎంత పెద్ద సమస్య ఉన్న బయటకు వెళ్ళకుండా మన మధ్యనే పరిష్కరించుకోవడం వలన గ్రామంలో ప్రతి ఒక్కరు స్వచ్ఛమైన స్వేచ్ఛగా జీవితం పెడతారని గ్రామం స్వచ్ఛమైన స్వేచ్ఛ గ్రామంగా పేరుపొందే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా కాళీమాత ఐక్యత కుల సంఘంగా కార్యక్రమాన్ని ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాటు చేసిన గౌడ సంఘం అధ్యక్షులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పచ్చిపట్ల శ్రీనివాస్ గౌడ్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సూత్రాల పోచాలు, పెరిక సంఘం అధ్యక్షులు తుడి రాజయ్య, మాదిగ సంఘం అధ్యక్షులు రాచర్ల కనకయ్య, పద్మశాలి సంఘం అధ్యక్షులు రాచర్ల కనకయ్య, పద్మశాలి సంఘం అధ్యక్షులు రాపెల్లి రాజయ్య, సంఘం అధ్యక్షులు కనికి రెడ్డి సతీష్, వాల్మీకి బోయ సంఘం అధ్యక్షులు బోగే సదయ్య, వైష్ణ సంఘం అధ్యక్షులు అల్లంకి జగదీశ్వర్, బలిజ సంఘం అధ్యక్షులు గోశెట్టి రాజేశం, రజక సంఘం అధ్యక్షులు మేడిచెల్మిల చంద్రయ్య, ముఖ్య అతిథులు మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి, వంగ రాయమల్లు, ఏఎంసి డైరెక్టర్ బుద్దే కుమారస్వామి, వివిధ సంఘాల ఉపాధ్యక్షులు చెరుకు సదయ్య, రామడుగు వెంకటేష్, గడిగొప్పుల నరేష్, బండి కుమార్, ఆసంశెట్టి వెంకటేష్, ఎండి. రఫీ, ముఖ్యులు మంద కొమురయ్య, రాచర్ల రాజేశం, మార్క సదానందం, కనికి రెడ్డి సూరి, మెరుగు సారంగం, బోడకుంట శివయ్య, సూత్రాల శ్రావణ్, నాగులు, నాగరాజు పాల్గొన్నారు.

## కంటి వెలుగు సిబ్బందికి కానరాని కష్టాలు

**- మా జీతాలు చెల్లించండి కెసిఆర్ సారూ.**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కంటి వెలుగు పథకంలో మొదటి, రెండవ విడతలో పని చేసిన నేత్ర వైద్య సహాయకులు పూదరి దత్తా గౌడ్, బుద్ధార్థి సతీష్ కుమార్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు వేల్పు గొండ రజిత, సునయన, వాహన యాజమానులు దాసరి రాజు, చింతల శ్రీనివాస్, సిబ్బంది తమ జీతాలు చెల్లించాలని సిఎం కెసిఆర్‌ను వేడుకున్నారు. కంటి వెలుగు పథకంలో పని చేసిన ఉద్యోగులకు రెండు నెలల (ఏప్రిల్, మే) జీతాలు చెల్లించలేదని తెలిపారు. జిల్లాలో అద్దెకు తీసుకు వాహనాలకు రెండు నెలల బిల్లులు చెల్లించడం లేదని తెలిపారు. తమకు జీతాలు, బిల్లులు చెల్లించకపోవడంతో కంటి వెలుగు ఉద్యోగులు, వాహన యాజమానులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తమ జీతాల కోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు పలు సార్లు విన్నవించినా కనీసం సస్పందించటం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీతాలు అందక తాము అనేక ఇబ్బందులు పడుతున్నామని, జీతాల కోసం వైద్య ఆరోగ్య శాఖ అధికారులను సంప్రదరించినప్పటికీ కనీసం పట్టించుకోవడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధితఅ ధికారులు స్పందించి వెంటనే సిబ్బంది జీతాలు, వాహనాల అద్దె చెల్లింపులు చేపట్టాలని వారు ముక్త కంఠంతో కోరారు.

## మూడు పంటల వైపు ఉంటారా... మూడు గంటల వైపు ఉంటారా

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ముస్తాబాద్ మండలంలోని చిప్పలపల్లి గ్రామంలో సబ్ స్టేషన్ వద్ద ఉచిత కరెంట్‌పై థానా సభలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మండల వ్యాప్తంగా జరిగిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా చిప్పలపల్లి గ్రామ సర్పంచ్ తాడేపు జ్యోతి, ఎల్లం ఆధ్వర్యంలో చిప్పలపల్లి సబ్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి, ధర్నా చేసి, రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిపి జనగామ శరత్ రావు మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత మొట్టమొదటి సారిగా చేపట్టిన సంక్షేమ కార్యక్రమం రైతులకు 24గంటల ఉచిత కరెంట్ అందించడమేనని అన్నారు. ఈ నాడు రైతు ఎన్ని ఎకరాల పంట వేసినా ఉచితంగా పంటకు నీటిని పెట్టుకునే అవకాశం తెలంగాణ ప్రభుత్వం కల్పించిందన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అలందిస్తూ ఏటికి మూడు పంటలు రైతుకు ఉచిత కరెంట్ అందిస్తూ పంట పెట్టుబడిని అందిస్తూ రైతు బీమా అందిస్తున్న కెసిఆర్ సర్కారు కావాలా, ఎకరానికి గంట చొప్పున మూడు గంటల ఉచిత విద్యుత్తే చాలన్న రేవంత్ రెడ్డి సర్కారు కావాలా అని రైతులు ఆలోచించుకోవాలని ఎంపిపి జనగామ శరత్ రావు కోరారు. కాగా మండల వ్యాప్తంగా జరిగిన కార్యక్రమాల్లోజడ్పిటిసి గుండం నర్సయ్య, రైతు బంధు మండలాధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల రావు, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, మాజీ జడ్పిటిసి యాదగిరి గౌడ్, రాజలింగం గౌడ్, శ్రీనివాస్, లక్ష్మణ్ గుప్తా, చిప్పలపల్లి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల పార్టీల నాయకులు తదితరులున్నారు.

## నిరుపయోగంగా క్రీడా ప్రాంగణం

ముస్తాబాద్, ప్రభాతవార్త.

మండలంలోని నామాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన తెలంగాణ క్రీడా ప్రాంగణం అధికారుల నిర్లక్ష్యంతో అనువైన చోట ఏర్పాటు చేయడంతో క్రీడాకారులకు ఆటలు ఆడుకోవడానికి క్రీడా ప్రాంగణం అందుబాటులో లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఏర్పాటుచేసిన క్రీడా ప్రాంగణాన్ని మోడల్ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేశారని, మోడల్ స్కూల్ పక్కనే బాలికల హాస్టల్ ఉన్నందున క్రీడా ప్రాంగణంలో క్రీడలు ఆడుకోవడానికి క్రీడాకారులు వస్తే వారి వల్ల హాస్టల్లో ఉన్న బాలికలకు మోడల్ స్కూల్‌లో ఉన్న విద్యార్థులు ఇబ్బందులు కలుగుతున్నాయి అనే నెపంతో క్రీడాకారులను ఆ ప్రాంగణంలోకి రానివ్వడం లేదని ఆరోపిస్తూ అధికారులతోతూతూ మంత్రంగా క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి మమా అనిపించారని, భవిష్యత్‌లో వాటి ఉపయోగం గూర్చి ఎలాంటి ఆలోచనలు చేయలేదన్నారు.ఇలా మండల వ్యాప్తంగా పలు తెలంగాణ క్రీడా ప్రాంగణాల పరిస్థితి అలాగే ఉందదని, గ్రామంలో మరి ఎక్కడైనా ఈ క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తేవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గన్నె భాను, మాదాసు అనిల్, దీకొండ దశరథం, డాకూరి మహేందర్, తాడేపు కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## మంత్రాలు, చేతబడి, దెయ్యాలను విద్యార్థులు నమ్మొద్దు

**భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధన కార్యదర్శి ఉప్పులేటి నరేష్**

చిగురుమామిడి, ప్రభాతవార్త



విద్యార్థి దశ నుండే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, మంత్రాలు, చేతబడులు, దెయ్యాలు బూటకమని భారత నాస్తితక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ అన్నారు. చిగురుమామిడి మండలం సుందరగిరి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రోజున ఏర్పాటు చేసిన మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక అగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరైన ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞాణం అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత తరుణంలో పట్టణాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటి వరకు కూడా మూఢ నమ్మకాలు నమ్మడం దురదృష్ట కరమని, విద్యార్థి దశలోనే మూఢ నమ్మకాలను వీడుతూ, సమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. దొంగ స్వాములు, బాబాలు, బూత వైధ్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని ఆర్థికంగా, సామాజికంగా దోపిడి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దెయ్యాలు, బూతాలు, మంత్రాలు బూటకమని సైన్స్‌ను మాత్రమే నమ్ముకొని ముందుకు నడవాలని విద్యార్థులకు ఈ ప్రదర్శన ద్వారా సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎడబోయిన రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండల కేంద్రంలో రేవంత్ రెడ్డి ఉచిత విద్యుత్‌పై తానా సభలో చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తూ ప్రజలను, రైతులను తప్పుదోవ పట్టించడానికి అధికార పార్టీ నాయకులే ధర్నాలు రాస్తారోకోలకు దిగడం సిగ్గు చేటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ళబాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని రాజీవ్ చౌక్ వద్ద టిఆర్ఎస్ పార్టీ నాయకులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడాన్ని నిరసిస్తూ ప్రతీ కారంగా ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్ర పటాన్ని దహనం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఉచిత కరెంట రైతులకు అందించిన మొట్టమొదటి ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం అని , కాంగ్రెస్ ప్రభుత్వ పథకాన్ని సరిగా అమలు చేయని ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల్లో కాంగ్రెస్‌పార్టీకి వస్తున్న ఆదరణ చూస ఓర్వలేక ఏదో ఒక రకంగా రైతులను, ప్రజలను మభ్య పెట్టి, మళ్లీ అధికారంలోకి రావాలనే దురాలోచనతో అనని మాటలను అన్నట్లుగా చిత్రీకరిస్తున్నారన్నారు.తానా సభలో రేవంత్ రెడ్డి ఉచిత విద్యుత్‌పై ఓ ఎన్నారై అడిగిన ప్రశ్నకు బదులుగా సమాధానం చెబుతూ సన్న చిన్న కారు రైతులకు ఎకరాకు నీరు పారడానికి గంట సమయం పట్టినా మూడు ఎకరాలకు మూడు గంటల సమయం పడుతుందని, ఆ విధంగా బేరీజు వేసుకుంటే 8గంటల నాణ్యమైన ఉచిత కరెంట్‌ను రైతుకు అందిస్తే సరిపోతుందని, ఇవాళ రాష్ట్రంలో 24గంటల ఉచిత కరెంట్ పేరుతో నాయకులు కమీషన్లు దండుకంటున్నారని చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి రైతులకు కాంగ్రెస్ పార్టీని దూరం చేసే వారి కుట్రలను ప్రజలు తిప్పికొడతారని, రైతు రుణ మాఫీ చేయని ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వంగా చెప్పుకోవడం ఎంత వరకు సమంజసమో రైతులు ఆలోచించాలన్నారు. రేవంత్ దిష్టిబొమ్మలను దహనం చేసినందుకు నిరసనగా సిఎం కెసిఆర్ చిత్ర పటాన్ని దహనం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# గోదావరిఖనిలో బిఆర్ఎస్ హంగామా... ఆందోళనలు...

**- రోడ్డుపై బైఠాయించిపు, రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ శవయాత్ర, దిష్టిబొమ్మకు ఉరి, దహనం పాల్గొన్న ఎమ్మెల్యే చందర్, భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు**

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఉచిత కరెంట్‌పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గోదావరిఖని పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, ఆ పార్టీ నాయకులు హంగామా చేశారు. గురువారం నాడు రామగుండం ఎమ్మెల్యే, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని నిరసన ప్రదర్శనలు జోరుగా చేశారు. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా స్పందించారు. ఒక ప్రతిపక్ష రాజకీయ పార్టీకి బాధ్యత గల పదవీలో ఉండి రైతులకు వ్యతిరేకంగా మాట్లాడడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ రైతు సంక్షేమానికి కట్టుబడి రైతులకు అండగా ఉంటుందని, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటిచందర్ అన్నారు. రైతు సంక్షేమ విధానాలకుకాంగ్రెస్ పార్టీ వ్యతిరేకమని ఆయన ధ్వజమెత్తారు. రైతులకు మూడు గంటల విద్యుత్ చాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ, స్థానిక రాంమందిర్ సబ్ స్టేషన్ కార్యాలయం ముందు ఆయన బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమైక్య పాలనలో రైతుల జీవితాల్లో చీకటి అలుముకుందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం దండుగ అని నారా చంద్రబాబు నాయుడు ఆనాడు రైతులపై కాల్పులు జరిపించారని, ఆయన శిష్యుడైన రేవంత్ రెడ్డి రైతులపై కక్ష గట్టి, వారి జీవితాలను మళ్లీ చీకటి మయం చేయడానికి కాంగ్రెస్‌తో జట్టు కట్టి రతైఉ వ్యతిరేక విధానాలకు పూనుకున్నారని ఆరోపించారు. సిఎం కెసిఆర్ రైతు సంక్షేమ విధానాలతో తెలంగాణ ప్రాంతం సస్య శ్యామలంగా పురోగతి చెందిందని అన్నారు. 24గంటల ఉచిత కరెంట్ ఇస్తూ, మూడు పంటలను పొందుతున్న రైతన్నల జీవితాల్లో సిఎం కెసిఆర్ వెలుగులు నింపారని అన్నారు. ఇది ఒర్వలేని కాంగ్రెస్ నాయకులు మూడు గంటల విద్యుత్ సరిపోతుందని అనడం, కాంగ్రెస్ దుర్మార్గపు విధి విధానాలకు అద్దం పడుతుందని అన్నారు. రైతు సంక్షేమానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని, ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో బిఆర్ఎస్‌కు మద్దతుగా నిలిచి కెసిఆర్‌ను హ్యాట్రిక్ సిఎంగా గెలిచే విధంగా సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ శవయాత్ర నిర్వహించి, ఉరివేశారు. కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దొంత శ్రీనివాస్, కొమ్ము వేణుగోపాల్, బాలరాజ్‌కుమార్, ఇంపురి పులేందర్, కుమ్మరి శ్రీనివాస్, జనగామ కవిత సరోజిని, కల్వచర్ల కృష్ణవేణి, పాముకుంట్ల భాస్కర్, కో ఆప్షన్ సభ్యులు వంగ శ్రీనివాస్, చెరుకు బుచ్చిరెడ్డి, తానిపర్తి గోపాల్ రావుతోపాటు అధిక సంఖ్యలో నాయకులు, సీనియర్ కార్యకర్తలున్నారు.

## ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



ఓటు హక్కుపై విద్యార్థులకు స్థానిక ఆల్ ఫోర్స్ పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలు ప్రజాస్వామ్య దేశానికి ప్రతి అని, ప్రజల అవసరాలకు ఆసన్నగా నిలుస్తాయని, తద్వారా సమాజంలో సుపరిపాలన కొనసాగుతుందని అన్నారు. పాఠశాలలో ఎన్నికల వాతావరణం కల్పించేలా అల్ఫోర్స్ హౌస్ ఎలక్షన్స్ నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాలలో తేజస్, సరస్, ధ్రువ లక్ష గ్రూపులను ఏర్పాటు చేశామని అన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు మెరుగు పరిచేందుకు ఈ గ్రూపుల మధ్య ఎన్నికలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రాథమిక దశ నుంచే ఎన్నికల పట్ల అవగాహన పెంచేందుకు ప్రతీ ఏటా ఎన్నికలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈఎన్నికల్లో ఓటు 800 మంది విద్యార్థులు వినియోగించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులతోపాటు ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఆరోగ్య సంరక్షణపై అవగాహన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



వర్షాకాలంలో తీసుకోవాల్సిన ఆరోగ్య సంరక్షణపై సింగరేణి ఓసిపి 3 కృషి భవన్‌లో ఉద్యోగులకు ఆర్జీ 2 ఏరియా ఆరోగ్య అధికారిని డాక్టర్ కె.పద్మ గురువారం అవగాహన కల్పించారు. కలుషితమైన నీటి ద్వారా వచ్చే వ్యాధులు, దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల గురించి వివరించారు. అలాగే దాని నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను కార్మికులకు తెలియజేశారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే సకాలంలో గుర్తించచి వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో గని మెనేజర్ డి.రమేష్, సేఫ్టీ ఆఫీసర్ భారత్‌కుమార్, వెల్ఫేర్ ఆఫీసర్ సురేందర్, యూనియన్ నాయకులు, ఉద్యోగులు, సేఫ్టీ కమిటీ మెంబర్స్, మైన్స్ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

## కళ్లకు గంతలు కట్టుకోని కార్మికుల వినూత్న నిరసన

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు కళ్లకు గంతలు కట్టుకోని వినూత్న నిరసన వ్యక్తం చేశారు. గురవారం గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె ఎనిమిదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ న్యాయమైనా డిమాండ్‌లను ప్రభుత్వం తీర్చాలని నిరవధిక సమ్మె చేపట్టినల్లు వారు తెలిపారు.మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికుల ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.చాలీ చాలనీ జీతాలతో కాలం వెల్లదీస్తునాన్నమని, కారోబారులను సహాయ కార్యదర్శులు ప్రభుత్వం గుర్తించాలన్నారు. తమ న్యాయమైనా డిమాండ్లను నేరవేర్చాలనీ వారు కోరారు. ఈ సమ్మెలో ఆయా గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## జులై 15లోగా కెజిబివి దరఖాస్తుల సవరణకు అవకాశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జులై 15లోగా కెజిబివిలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ దరఖాస్తును సవరణ చేసుకునే అవకాశం ఉంటుందని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలలోని ప్రత్యేక అధికారి, పిజిసిఆర్‌టి, పిఈటిల ఖాళీలలో తాత్కలిక కాంట్రాక్టు పద్ధతిలో పని చేసేందుకు ఆన్‌లైన్ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు దరఖాస్తులలో వివరాలను సవరించుకోవడానికి ఎడిట్ ఆప్షన్, పోస్టు అప్లైయిడ్ జిల్లా వివరాలను నమోదు చేసుకోవడానికి నూతన ఫీల్డ్ వెబ్ సైట్‌లో పొందుపరచబడిందని తెలిపారు. అభ్యర్థులందరూ జులై 15లోపు ఆన్‌లైన్‌లో వెబ్ సైట్ నందు నమోదు, సవరణ చేసుకోవాలని, అభ్యర్థులకు పరీక్షలు జులై 24 నుంచి 26 వరకు ఆన్‌లైన్ పరీక్ష ఉంటుందని, పోస్టుల వారీగా పరీక్షల తేదీల వివరాలు వెబ్‌సైట్‌లో పందు పరచబడి ఉందని తెలిపారు. దరఖాస్తు సవరణలో సహకారం కోసం పని దినాలలో ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 5గంటల లోపు ఫోన్ నెంబర్ 73986660584 నందు సంప్రదించాలని, జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి తెలిపారు.

## జులై 16న సివిల్స్ లాంగ్ టర్మ్ ఉచిత శిక్షణకు ఆన్‌లైన్ స్క్రీనింగ్ పరీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జులై 16న సివిల్స్ లాంగ్ టర్మ్ ఉచిత శిక్షణకు ఆన్‌లైన్ స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించనున్నట్లు బిసి వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బిసి సంక్షేమ శాఖ పరిధిలోని బిసి స్టడీ సర్కిల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సివిల్ లాంగ్ టర్మ్ ఉచిత శిక్షణ కోసం ఈ నెల 16న ఆన్‌లైన్ స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించనున్నట్లు, అభ్యర్థులు నేటి నుంచి వెబ్ సైట్ ద్వారా హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 040-27077929, 7780359322లలో సంప్రదించాలని కోరారు.

## ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి బోనాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆషాడ మాసం సందర్భంగా కుందనపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల కార్యక్రమాన్ని గురువారం ముదిరాజ్ కులస్తులు ఘనంగానిర్వహించారు. కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకురాలు, జడ్పిటిసి కందుల సంధ్యారాణి పోచం దంపతులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామ ప్రజలందరూ ఎలాంటి రోగాల బారీన పడకుండా చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘం పెద్దలు సిద్ధ రాజేష్, సిద్ద లింగయ్య, మేకల శ్రీను, చొప్పరి శ్రీను, సిద్ధ సాగర్, ఎండి.ఇన్నూస్, కుమార్ తదితరులున్నారు.

## రామేశ్వరాలయ అధ్యక్షులుగా తిరుపతి రెడ్డి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



మండలంలోని కాట్నేపల్లి గ్రామంలో రామేశ్వరాలయ దేవాలయ నూతన కమిటీని సర్పంచ్ మోరపల్లి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అధ్యక్షులుగా మోరపల్లి తిరుపతి రెడ్డిని ఏకగ్రీవంగా ఎ న ్ న క ో ం న ్ న ర ో ం . ఉపాధ్యక్షులుగా తోడి కనకయ్య, దాసరి దేవేందర్, ప్రధాన కార్యదర్శిగా కోరుట్ల కృష్ణాచారి, సంయుక్త కార్యదర్శిగా దాసరి రవి, కోశాధికారిగా వేయికళ్ల భూమయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలక వర్గాన్ని మాజీ ఎంపిపి బాల రామారావు, రైస్ మిల్లర్స్ మండల అధ్యక్షుడు కేశవ రావులు సన్మానించారు.

## ఏరియా వర్క్‌షాప్‌ను తనిఖీ చేసిన డిఎంఎస్ ఎలక్ట్రికల్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియా వర్క్‌షాప్‌ను డిఎంఎస్ ఎలక్ట్రికల్ బిశ్వంత్ బెహారా గురువారంద గురువారం సందర్శించారు. 33 కెవి 132 సబ్ స్టేషన్ నుంచి, వకీలుపల్లి వరకు ఉన్న ఓవర్ హెడ్ లైన్‌ను తనిఖీ చేసి, రక్షణ, రెగ్యూలేషన్ గురించి, ఎలక్ట్రికల్ ఫోర్‌మెన్స్‌కు, ఎలక్ట్రిషియన్స్ వివరించారు. వారి వెంట అఫిషియేటింగ్ ఎస్ఓటూజిఎం, ఏరియా రక్షణాధికారి బచ్చ రవీందర్, ఏరియా ఇంజనీర్ నర్సింహా రావు, డిజిఎం వర్క్‌షాప్ ఎం.ఎర్రన్న, ఎస్ఇ వర్క్‌షాప్ ఎవి.రాంరెడ్డి, సేఫ్టీ ఆఫీసర్ రాంకుమార్, ఎలక్ట్రికల్ ఫోర్‌మెన్ రామారావు తదితరులున్నారు.

# ఉచిత విద్యుత్ రద్దుకు కాంగ్రెస్ కుట్రలు చేస్తుంది

**- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

గంగాధర ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో ఉచిత విద్యుత్ రద్దుకు కాంగ్రెస్ కుట్రలు చేస్తుందని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం మదురనగర్ చౌరస్తాలో గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వ్యవసాయానికి మూడు గంటల కరెంటు సరిపోతుందని రెవంత్ రెడ్డి మాట్లాడడం వారి గత పాలనను గుర్తు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వేస్తే 24 గంటలు ఉచిత కరెంటు కట్, రైతుబంధు కట్, రైతుబీమ కట్, కళ్యాణ లక్ష్మి కట్, ఆసరా పెన్షన్లు కట్ చేస్తారని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చే టిఆర్ఎస్ ప్రభుత్వం కావాలా.. కేవలం మూడు గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలా మతం పేరుతో చిచ్చు పెట్టే బిజెపి ప్రభుత్వం కావాలా అంటూ ప్రతిపక్షాలను దుయ్యబట్టారు. టిఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గం స్థాయి ప్రజా ప్రతినిధులు పాల్గోన్నారు.

## రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

రామడుగు ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అందిస్తున్న ఉచిత కరెంటు పట్ల కాంగ్రెస్ పార్టీ పిసిసి అద్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఐటి శాఖమంత్రి కెటిఆర్ చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఇచ్చిన పిలుపు మేరకు గోపాల్‌రావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్‌మామిడి తిరుపతి ఆద్వర్యంలో గురువారం గోపాల్‌రావుపేట బస్టాండ్ చౌరస్తాలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల ఉచిత విద్యుత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పిసిసి అద్యక్షులు రేవంత్‌రెడ్డి బేషరత్తుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మెన్ చాడ ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్లు బత్తిని తిరుపతి, శనిగరపు అనిల్ కుమార్, చెన్నూరి శ్రీకాంత్ రెడ్డి, కొలిపాక మల్లేశం, మచ్చ గంగయ్య, ఎంపిటిసి సభ్యులు నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నేరెళ్ల అంజయ్య, చాల చంద్రశేఖర్, బిఆర్ఎస్ గ్రామశాఖ అద్యక్షులు హరికృష్ణ, లంక మల్లేశం, జుట్టు అంజయ్య, మాజీ ఎంపిటిసి ఏపూరి తిరుపతిగౌడ్, వార్డు సభ్యులురమేష్, తిరుపతి, పైండ్ల శ్రీనివాస్, కొత్తూరి నారాయణ, తిరుపతి, రైతు సమన్వయ సమితి అద్యక్షులు మల్లేశం, రాజిరెడ్డి, మధు, నిశాంత్, తదితరులు పాల్గోన్నారు.

## గ్రామీణ విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

చొప్పదండి ప్రభాతవార్త:




గ్రామీణ ప్రాంత విద్యార్థులకు బస్ సౌకర్యం కల్పించి వారి విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అద్యక్షుల కాంపెల్లి అరవింద్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో పాల్గోని మాట్లాడారు. విద్యార్థి సమస్యలను పరిష్కారించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కమిటిని ఎన్నుకున్నారు. నూతన ఎస్ఎఫ్ఐ మండల శాఖ అద్యక్షునిగా శివ సాయిచందు, కార్యదర్శిగా చందు ఉపాధ్యాక్షులుగా శివచరణ్, శశికుమార్, అక్షితతో పాటు మరో 11 మందిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రత్నం, సురేష్, సందేష్, తదితరులు పాల్గోన్నారు.

## బీజేపీ కార్యకర్తను పరామర్శించిన మండల నాయకులు

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామానికి చెందిన బీజేపీ పోలింగ్ బూత్ అధ్యక్షుడు గంగరాజు తల్లి కొమురమ్మ ఇటీవల ఆత్మహత్య చేసుకొని మృతిచెందగా, గురువారం బీజేపీ కార్యకర్త గంగరాజు కుటుంబాన్ని బీజేపీ జిల్లా కార్యదర్శి రంగు భాస్కరచారి, మండల పార్టీ అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణాచారి, మండల ఉపాధ్యక్షుడు కత్తి ప్రభాకర్‌గౌడ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు మార్కొండ రమేష్‌పటేల్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు ఆరెల్లి శ్రీహరి, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు కొండ్ర వరప్రసాద్ ఉన్నారు.

## జీపీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

మానకొండూర్, ప్రభాతవార్త :



గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిసిసి అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం మానకొండూర్ మండలం ఎంపీడీవో కార్యాలయం ఎదుట తెలంగాణ గ్రామపంచాయితీ ఉద్యోగుల కార్మికులు చేపడుతున్న నిరవధిక సమ్మెకు డిసిసి అధ్యక్షుడు డా.కవ్వంపల్లి సత్యనారాయణ మద్దతు పలికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లేనియెడల కార్మికుల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. గ్రామపంచాయితీ సిబ్బంది ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని, కనీస వేతనం రూ.19వేలు, ప్రమాదబీమా రూ.10లక్షలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, మండల నాయకులు గట్టు శ్రీధర్, కనకం అశోక్, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో గోరంటాకు నమోన పోటీలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ ఆధ్వర్యంలో గురువారం గోరంటాకు నమోన పోటీలు నిర్వహించారు. దాదాపు 80 మంది విద్యార్థినిలు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ప్రిన్సి పాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో అమ్మాయిలకు మెహేంది డిజైన్స్ ఉద్యోగ ఉపాధి అవకాశంగా ఉందని తెలిపారు. ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ వాణి మాట్లాడుతూ అమ్మాయిలు ఉన్నత విద్యతో పాటు, మెహేంది డిజైన్స్ లాంటి వృత్తి విద్యా కోర్సులు నేర్చుకోవాలని, భవిష్యత్తులో స్థిరపడే అవకాశం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసు, అధ్యాపకులు శ్రీవల్లి, కృష్ణమూర్తి, ధర్మపురి, మనోహార్, శ్రీనివాస్, కృష్ణప్రసాద్, విజయ్, మహేష్, శైలజ, శిరీష, ఉమారాణి, భాగ్యలతో పాటు పలువురు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## సిఐని కలిసిన అంబేద్కర్ సంఘం నాయకులు

రామడుగు ప్రభాతవార్త:



కరీంనగర్ త్రీటౌన్ సిఐగా ఇటీవల బాద్యతలు చెపట్టిన శ్రీనివాస్‌ను గురువారం తెలంగాణ అంబెద్కర్ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ అంబెద్కర్ సంఘం ఉమ్మడి జిల్లా అద్యక్షులు కొత్తపెల్లి అమర్నాథ్ మాట్లాడుతూ త్రీటౌన్ పరిధిలో ఉన్న ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన పిర్యాదులను తక్షణమే పరిశీలన చేసి వారికి తగిన న్యాయం చేయాలని కోరారు.అనంతరం ఎస్సీ, ఎస్టీ కేసుల్లో నిరుపేదలకు జరుగుతున్న అన్యాయం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంటి శ్రీనివాస్, నియోజక వర్గ కన్వీనర్ జిల్లెల్ల విజయ్ కుమార్, బెజ్జంకి దాన కిషోర్, ఎండి ఫయాజ్, తదితరులు పాల్గోన్నారు.

## రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

గంగాధర ప్రభాతవార్త:

మండల పరిధిలోని రైతులు రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజు తెలిపారు. భూమి కలిగి ఉన్నటువంటి రైతులు 14. 8. 1964 నుండి 14. 8. 2005 వరకు వయసు కలిగిన రైతులు తమ పేరుమీద భూమి కలిగి ఉన్నట్లయితే దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. పట్టాదారు పాసుపుస్తకంతో పాటు పట్టాదారు ఆదార్‌కార్డు నామిని ఆదార్‌కార్డు తోపాటు దరఖాస్తుకు జత చేసి వ్యవసాయ అధికారి కార్యాలయంలో సమర్పించాలని కోరారు. ఇదివరకే దరఖాస్తు చేసుకున్నవారు మార్పులు కావల్సి వస్తే ఏఇఒను సంప్రదించాలని సూచించారు. రైతుబీమా దరఖాస్తులను ఆగస్టు ఐదు లోపల సమర్పించాలని కోరారు.

## మోడి పాలనలో దేశాభివృద్ధి

చొప్పదండి ప్రభాతవార్త:



ప్రధానమంత్రి నరేంద్రమోడి పరిపాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని మహాజన్ సంపర్క్ అబియాన్ కో ఆర్డినేటర్ జాడి బాల్‌రెడ్డి అన్నారు.మండల పరిదిలోని చాకుంట రుక్మాపూర్ గ్రామాలలో ఆర్ఎంపి వైద్యులు సిరిపురం రాజేశం, సీనియర్ సిటిజన్ గంకిడి రాజిరెడ్డి, చాకుంట మాజీ సర్పంచ్ గంకిడి మాదవరెడ్డి, కిరాణం షాపు నిర్వహకులు పాలకుర్తి శంకరయ్య, రైతు మంద జలపతిరెడ్డిలకు నరేంద్రమోడి తొమ్మిది సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ముద్రించిన పుస్తకాలను అందించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శక్తికేంద్రం ఇంచార్జీ పెద్ది వీరేశం, గుడిపాక రాములు, దళితమోర్చ నాయకులు ఎడ్ల సురేష్, తదితరులు పాల్గోన్నారు.

## బ్రాహ్మణ శంఖరావం విజయవంతం చేయండి

చొప్పదండి ప్రభాతవార్త:

నిరుపేద బ్రహ్మణులను ఆదుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు బ్రాహ్మణ శంఖరావం పూరిస్తున్నట్లు బ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం అద్యక్షులు సింహచలం ప్రభాకర చార్యులు తెలిపారు. ఈ నెల 23న హుజురాబాద్ పట్టణంలో 14 గ్రామాల సంఘాల ఆద్వర్యంలో బ్రాహ్మణ పెన్నిది, రాష్ట్ర బ్రాహ్మణ సంఘం అద్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ, డిడిఎన్, రాష్ట్ర అద్యక్షులు నిట్టురు సతీష్ శర్మ, అర్చక వేల్‌పేర్ బోర్డు సభ్యులు జక్కపురం నారాయణ స్వామి, పర్యవేక్షణలో నిర్వహించే బ్రాహ్మణ శంఖరావం సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం కార్యదర్శి మానువాల చక్రపాణి, మురళిమోహన్ స్వామి, కామోజ్వల శ్రీనివాస శర్మ, బుగ్గ రమేష్ శర్మ, రవీందర్ శర్మ తదితరులు పాల్గోన్నారు

# రైతు సమస్యలను పక్కన పెట్టి...

**- అధికార పార్టీ నాయకులు ఆందోళనలా...**

**- రైతు సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పెంటయ్య**

చందుర్తి, ప్రభాతవార్త :

రైతు సమస్యలను పక్కనపెట్టి అధికార పార్టీ నాయకులు ఆందోళన చేయడం విడ్డూరంగా ఉందని చందుర్తి మాజీ ఎంపీపీ మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలుక పెంటయ్య అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉండి నిరసనలు తెలపడం విడ్డూరంగా ఉందన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పోటాపోటీ నిరసనలు తెలుపుతూ రైతు సమస్యలను పక్కదోవ పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం అధిక తూకం వేయడమే కాకుండా మిల్లర్లు సైతం ఒక్కో లారీ వెంట 30 నుండి 40 బస్తాల వరకు తరుగు తీస్తూ రైతులను నిండా ముంచుతున్నారని, అయినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు. ధాన్యం అమ్మిన



రైతులకు నేటికీ డబ్బులు రాక ఇబ్బందులు పడుతున్నారని వాటిపై మాట్లాడాల్సిన ప్రజా ప్రతినిధులు రైతుల అంశాన్ని పక్కనపెట్టి అనవసరపు రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం అధిక తూకం వేసినప్పుడు, మిల్లర్లు కోతలు విధిస్తున్నప్పుడు మాట్లాడని నాయకులు విద్యుత్ అంశాన్ని తెరమీదకు తీసుకువచ్చి కాలయాపన చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఎన్నో హామీలను పక్కనపెట్టిందన్నారు. రైతు సమస్యల పరిష్కారానికి పాటుపడాల్సిన ప్రతిపక్షాలకు తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నాయన్నారు. బిఆర్ఎస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వాలు రైతుల కోసం ఏం చేశాయో ప్రస్తుతం ప్రభుత్వం ఏవిధంగా మోసం చేస్తుందో రైతులు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో ప్రజలు వారికి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు రైతుల సమస్యలను పరిష్కరించడానికి కృషిచేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కుమారుడు కేటిఆర్ మంత్రిగా ఉన్న జిల్లాలో ఇంత దోపిడీ జరుగుతున్నా చూడలేక పోతున్నారన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి అందరూ కలిసి కృషిచేయాలని లేనియెడల రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామన్నారు.

## రైతు వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీ...

**- సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడగల మానస**

తంగళ్లపల్లి, ప్రభాతవార్త :

తంగళ్లపల్లి మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ ముందు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంపీ రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడగల మానస, మండల అధ్యక్షుడు గజబింకార్ రాజన్న మాట్లాడుతూ 9 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ పాలనలో రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. గతంలో కరెంటు కోసం రైతులు పంట పొలాల వద్ద కాపు కాసేవారని అన్నారు. రైతులకు ఒక ఎకరం పొలం సేద్యం చేసేందుకు ఒక గంట కరెంటు సరిపోతుందని మాట్లాడడం సరైన పద్ధతి కాదన్నారు. రైతులపై రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు రాబోయే కాలంలో



ప్రజాక్షేత్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడగల మానస రాజు, సర్పంచ్ అంకారపు అనిత రవీందర్, ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ మిరాల భాస్కర్ యాదవ్, దుర్గా ప్రసాద్, నవీన్‌రావు, ఎసిరెడ్డి రాంరెడ్డి, హమీద్, రంగు శ్రీనివాస్, రంగు ప్రసాద్, కోడం సంధ్యారాణి, సద్ద శోభ, జగత్, శ్రీనివాస్, బండి జగన్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గీత కార్మికునికి గౌడ సంఘం నేతలు ఆర్థికసాయం అందజేత

తంగళ్లపల్లి, ప్రభాతవార్త :



తంగళ్లపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో ఇటీవల తాటి చెట్టు మీద నుండి పడి మరణించిన కందుకూరి అంజయ్యగౌడ్ కుటుంబానికి ముస్తాబాద్ మండల గౌడ సంఘం నాయకులు ఆర్థికసాయంగా 13 వేలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాటిపై నుండి గీత కార్మికుడు పడి మరణించడం బాధాకరమన్నారు. గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోతె బాలరాజు, మండల అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు గడ్డమీది రామచంద్రగౌడ్, కోశాధికారి గున్నాల వెంకటస్వామిగౌడ్, కొండ యాదగిరిగౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల సింగిల్విండో చైర్మన్ కోడూరి భాస్కర్‌గౌడ్, జిల్లెల్ల గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో దొంగలున్నారు...

**- ఎమ్మెల్యే పదవిపై నాకు వ్యామోహం లేదు...**

**- నన్ను పక్కకు నెట్టాలని కొందరు చూస్తున్నారు...**

**- నా ప్లాన్ నాకు ఉంది...**

**- ఎమ్మెల్యే రమేష్‌బాబు ఘాటు వ్యాఖ్యలు**

వేములవాడ, ప్రభాతవార్త :

బిఆర్ఎస్ పార్టీలో దొంగలున్నారని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఆదేశాలతో వేములవాడలో నిర్వహించిన ధర్నాలో ఎమ్మెల్యే రమేష్‌బాబుతో పాటు అసమ్మతి నేతలు, పార్టీ టికెట్ ఆశిస్తున్న ఏనుగు మనోహర్‌రెడ్డి, చలిమెడ లక్ష్మీనరసింహారావు వర్గీయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్‌బాబు మాట్లాడుతూ పార్టీలో కొంతమంది అటు ఇటు అంటున్నారని నాకు అన్ని తెలుసన్నారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నా లేకున్నా నాకు ఏం పర్వాలేదు, ఇప్పటికే నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచాను చాలు, మళ్లీ పదవిపై వ్యామోహం లేదన్నారు. ఎప్పుడూ నేను ప్రజల్లో గెలిచినట్టే కానీ ఒక్కటి మాత్రం చెబుతున్నా ఇక్కడ ప్రజల ఆస్తులు కబ్జా చేస్తే మాత్రం ఊరుకోను కబర్దార్ అంటే హెచ్చరించారు. రమేష్‌బాబు వెళ్లిపోయాక జాగాలు కబ్జాలు చేయాలని చూస్తున్నారని, నా ప్లాన్ నాకు ఉందని అన్నారు. పార్టీ టికెట్ నా చేతుల్లో లేదని, టికెట్ ఇచ్చే నిర్ణయం పార్టీ చేతుల్లో ఉందని, కానీ ప్రజల సంక్షేమం కోసం అనునిత్యం మీవెంట ఉంటానని ముఖ్యమంత్రికి కూడా చెప్పానన్నారు. నన్ను పక్కకు నెట్టాలని చాలామంది చూస్తున్నారని, రమేష్‌బాబు ఏం తెల్వదు అని అనుకుంటున్నారు కొంతమంది నేతలు కానీ నా ముందు వాళ్ళు లాగులు వేసుకున్న వారేనని, నేను వెళ్ళాక మంచివారు రాని, దొంగలను రానివ్వవద్దని కార్యకర్తలకు సూచించారు. వచ్చే కాలంలో కలిసికట్టుగా పోరాటం చేద్దామన్నారు. అటు కాని ఇటు కాని బిఆర్ఎస్ పార్టీలో దొంగలున్నారని నా దగ్గర రెండు మాటలు ఉండవన్నారు.

# వేములవాడ వార్త

## అందరి చూపు ఆయనవైపు...

**- ధర్నాలో ఏనుగు మనోహర్‌రెడ్డి**

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బ్రిడ్జి వద్ద బిఆర్ఎస్ తలపెట్టిన ధర్నాలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి హాజరయ్యారు. అక్కడున్న కార్యకర్తల చూపు ఆయనవైపు మళ్లింది. తాజాగా వేములవాడ బిఆర్ఎస్ పార్టీలో టికెట్ వార్ నడుస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. ఇదే క్రమంలో ఎమ్మెల్యే రమేష్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో అటు ఏనుగు మనోహర్‌రెడ్డి, ఆయన అభిమానులు, కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, ఇక వ్యతిరేకం వర్గం హాజరు కావడం గమనార్హం. పార్టీ కార్యక్రమానికి హాజరయ్యామని వారన్నారు.. ఇదే ధర్నాలో చల్మెడ, ఆయన వర్గం కూడా పాల్గొనే వారని చర్చ సాగింది. మొత్తానికి ధర్నా దద్దరిల్లింది.

## వేములవాడలో బిఆర్ఎస్ మహాధర్నా...

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



రైతులకు 24 గంటలు ఇచ్చే ఉచిత విద్యుత్‌పై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన విరుద్ధ ప్రకటనలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మంత్రి కేటిఆర్ ఆదేశాల మేరకు వేములవాడ నియోజక వర్గస్థాయి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బ్రిడ్జి వద్ద శాసన సభ్యులు చెన్నమనేని రమేష్ అధ్యక్షతన ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అరుణ, మున్సిపల్ చైర్మన్ మాధవి, సెస చైర్మన్ చిక్కాల రామారావు, టెక్స్‌టైల్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, జగిత్యాల జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, సభ్యులు, అనుబంధ సంఘం అధ్యక్షులు, ఎంపీపీ, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, సర్పంచులు పాల్గొన్నారు.

## రాజన్న హుండీ ఆదాయం 40,72,500లు..

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారికి రెండవరోజు హుండీ లెక్కింపు ద్వారా 40లక్షల 72 వేల 500లు ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఆలయ స్టోర్‌నందు నిల్వ చేసిన నాణేలు ఆదాయంగా వచ్చినట్లు ఈవో తెలిపారు. ఈ లెక్కింపులో శ్రీరాజరాజేశ్వరస్వామి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కష్టాలు తప్పవు

మంథని - ప్రభాతవార్త

రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు మళ్లీ కరెంటు కష్టాలు తప్పవని అధికారం రాకముందే కాంగ్రెస్ నాయకులు తమ వక్రబుద్ధిని బయటపెట్టారని మండల బిఆర్ఎస్ అద్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్ అన్నారు. గురువారం రాష్ట్రపార్టీ పిలుపు మేరకు మంథని సబ్‌స్టేషన్ వద్ద నిరసన వ్యక్తం చేసి పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను ఉరితీసారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ నియోజకవర్గ ఇంఛార్జీ పుట్ట మధు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరనన కార్యక్రమం చేపట్టామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు 3గంటల కరెంటు సరిపోతుందని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఏనాటు మేలు చేయలేదని రైతులకు మేలు చేసి కేవలం బిఆర్ఎస్ పార్టీయేనని ఆయన అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు 24గంటల ఉచిత కరెంటు ఇచ్చింది కేవలం కెసిఆర్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. రైతులకు అని ్నవిధాలుగా అండగా ఉండే విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. రైతులు కాంగ్రెస్ పార్టీని నమ్మేపరిస్థితి లేదన్నారు. అనంతరం పట్టణంలోని



అంబేడ్కర్ చౌరస్తాలో మంథని డివిజన్‌స్థాయిలోని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు రేవంత్‌రెడ్డి వాఖ్యలకు నిరసనగా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్, డివిజన్‌లోని బిఆర్ఎస్ ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

# రోడ్డుపైన కూరుకపోయిన ఇసుక లారీలు ఇబ్బందులు పడ్డ ప్రజలు

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామశివారులో అడవిశ్రీరాంపూర్ ఇసుకక్వారీల నుండి వస్తున్న ఇసుక లారీలు రెండు గురువారం రోడ్డులో కూరుకపోవటంతో మంథని నుండి ఖమ్మంపల్లి, తాడిచెర్లకు వెళ్లే రహదారి మూతపడిపోయింది. ఇసుకలారీలు అధికలోడుతో అడవిశ్రీరాంపూర్‌నుండి ఎక్లాస్‌పూర్ మీదుగా ప్రతినిత్యం వందల సంఖ్యలో వెళ్లటంతో రోడ్డు పూర్తిగా దెబ్బతినిపోయింది. ఇటీవలి వర్షాలకు ఇసుక లారీలు రెండు దిగబడిపోవటంతో ప్రజలకు, ప్రయాణికులకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. అడవిశ్రీరాంపూర్ ఇసుక క్వారీల నుండి వేబిల్లులు లేకుండా అధిక లోడ్‌తో తమ గ్రామం నుండి వందలాది లారీలు ప్రతినిత్యం తిరుగుతుండటంతో తమ గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతూన్నరని ప్రమాదాలు



జరుగుతున్నాయని ఇసుకలారీలను ఎక్లాస్‌పూర్ గ్రామం మీదుగా కాకుండా మరొదారిలో వెళ్లేవిధంగా చూడాలని ఎక్లాస్‌పూర్ గ్రామ సర్పంచ్ చెన్నవేన సదానందం అధికారులను కోరారు.

# రైతుల కష్టాలు తీర్చేది బిఆర్ఎస్ ప్రభుత్వం

మంథని - ప్రభాతవార్త

రాష్ట్రంలోని రైతుల కష్టాలు తీర్చి వారిని అన్నివిధాలుగా ఆదుకునేది కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వమేనని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి అన్నారు. గురువారం గడప గడపకు పాదయాత్రలో భాగంగా మంథని నియోజకవర్గంలోని కాటారం మండలంలోని గూడూరు, జాదూరావుపేట, ఇప్పలపల్లి గ్రామాలో ్ల ఆయన ఇంటింటికి పాదయాత్ర కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని పలువురు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల సమస్యలపైన కాంగ్రెస్ పార్టీకి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారి మూడు గంటల కరెంటుతో రైతులకు అన్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ చూస్తుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతులకు కడుపులో పెట్టుకుని చూసుకుంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో రైతులు బిఆర్ఎస్ పార్టీని



ఆదరిస్తారని కాంగ్రెస్ కు తగినవిధంగా బుద్ధిచెపుతారని ఆయన అన్నారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ముత్తారం, ప్రభాతవార్త.

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ డిమాండ్ చేశారు. గత ఎనిమిది రోజులుగా ముత్తారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులను ముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు గురువారం కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, పిఆర్‌సిలో నిర్ణయించిన విధంగా జీతాలు చెల్లించాలని, విధి నిర్వహనలో కార్మికుడు మరణిస్తే 10లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇవ్వాలని, భవిష్యత్ నిధి ఏర్పాటు చేసి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



# రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

పాలకుర్తి, ప్రభాతవార్త.

తానా సభలలో రైతులకు అందిస్తున్న ఉచిత కరెంట్ విషయంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిచేసిన వ్యాఖ్యలను బిఆర్ఎస్ శ్రేణులు ఖండిస్తూ పాలకుర్తి మండలంలోని పుట్నూర్ సబ్ స్టేషన్ వద్ద రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఇంజపురి నవీన్ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఉద్దేశ్య పూర్వకంగానే ఈ వ్యాఖ్యలను చేసిందని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, బేషరతుగా



క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అల్లం రాజయ్య, కాసర్ల కిరణ్, ఆశాలుతోపాటు పొన్నం సాగర్, మదన్ మోహన్ రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

మంథని వార్త

# మాజీ వైస్ ఎంపిపిని పరామార్శించిన ఎమ్మెల్యే

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండల మాజీ వైస్ ఎంపిపి గుంజపడుగు గ్రామానికి చెందిన ఊదరి శంకర్ ఇటీవల ఆనారోగ్యంతో కరీంనగర్‌లోని భధ్రకాళి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా గురువారం ఎమ్మెలే ్య శ్రీధర్‌బాబు ఆయనను పరామార్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు శంకర్‌కు మెరుగైన వైద్యచికిత్స అందించాలని కోరారు. అదేవిధంగా కరీంనగర్‌లోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న ఖానాపూర్ మాజీ సర ్పంచ్ దొరగొర్ల శ్రీనివాస్ కోడలిని మంథని పట్టణానికి చెందిన జావిద్, అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన లక్కాకుల సరోజనలను పరామార్శించారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం హరిపురం గ్రామానికి చెందినన అనుముల లక్ష్మి ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది, మంథని ఎమ్మెల్యే దుద్ ్దళ్ల శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా 8వేల రూపాయల చెక్కు మంజూరు అయ్యింది. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాలతో మాజీ జడ్పిటిసి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం చేతుల మీదుగా చెక్కును గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు చెనవేన సాయి కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు చేనవేన శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు అనుముల రాజేందర్, కార్యదర్శి కూస సంపత్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అనుముల సంపత్, పార్టీ సీనియర్ నాయకులు బోడ ప్రకాష్ రెడ్డి, బక్కతల కుమార్, యార సుధాకర్, యార సాయి రెడ్డి, తాడూరు చంద్రయ్య, ఎండి. మహమ్మద్ ఇజాజ్, నవీన్ తదితరులున్నారు.

# పోతారంలో రెండవ విడత గొర్రెల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన యాదవ కులస్తులకు రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. పోతారం గ్రామానికి చెందిన బత్తుల కొమురయ్య, బుత్తుల రాజేంద్రమ్, బత్తుల రాజయ్య, బత్తుల రాజశ్రీను, జంగిటి రాము, జంగిటి తిరుపతిలకు మొత్తం ఆరు యూనిట్లు గొర్రెల సర్పంచ్ నెత్తెట్ల మహేందర్ అందజేశారు. ఈకార్యక్రమంలో మండల పశు వైద్యాధికారులు అజయ్ కుమార్, రేఖ తదితరులున్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామానికి చెందిన కలవేన దేవరాజ్, ఆకుల స్రవంతి, చిలువేరి రాములు ఇటీవల అనారోగ్యానికి గురి కాగామంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా చెక్కులు మంజూరు అయ్యాయి. కలవేన దేవరాజ్‌కు 9వేల రూపాయల, ఆకుల స్రవంతికి 15వేల రూపాయల, చిలువేరి రాములకు 19,500 రూపాయల చెక్కులను ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ గురువారం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి కుమారస్వామి, మాజీ సర్పంచ్ గోవిందుల పద్మ ఆనంద్, వార్డు సభ్యులు దొంతుల రాకేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నగనూరు మల్లయ్య, దుండె రాజేశం, వైద్య సత్యనారాయణ, ముచ్చె రాజయ్య, అణగందుల రాయమల్లు, వైద్య హరీష్, యూత్ నాయకులు అలిశెట్టి హరీష్, పోలు దాసరి రమేష్ తదితరులున్నారు.

# పాఠశాలల్లో స్యావెంజర్లను నియమించండి




**పాలకుర్తి, ప్రభాతవార్త.**

ప్రభుత్వ పాఠశాలల్లో స్యావెంజర్లు, స్వీపర్లు లేకపోవడం వల్ల పాఠశాలలన్ని అపరిశుభ్రంగా మారుతున్నాయని డిటిఎఫ్ నాయకులు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. పాలకుర్తి, అంతర్గాం మండలాలకు చెందిన డిటిఎఫ్ నాయకులు గురువారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను కలిసి స్కావెంజర్లు లేకపోవడం వల్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకుపోయారు. ప్రతీ పాఠశాలకు ఒక స్కావెంజర్‌ను ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని డిటిఎఫ్ నాయకులు ఎమ్మెల్యే చందర్‌కు విజ్ఞప్తి చేశారు. వినతి అందించిన వారిలో పాలకుర్తి మండల డిటిఎఫ్ నాయకుడు దత్త మూర్తి, ప్రకాష్ రావు, అంతర్గాం డిటిఎఫ్ అధ్యక్షులు రామంచన్ రామ్, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులుతోపాటు జిల్లా నాయకులు ఎస్.ప్రతాపచారి, రమేష్‌తోపాటు స్టేట్ కౌన్సెలర్ సుదర్శన్ రెడ్డి, డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్‌కె.షంశోద్దీన్, మరో డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్‌కుమార్ తదితరులున్నారు.

# పాలకుర్తి కాంగ్రెస్ సీనియర్ నాయకుల అలక

**పాలకుర్తి, ప్రభాతవార్త.**

మండల కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాలుగా విడిపోయింది. సీనియర్ నాయకులు అలక పాన్పు ఎక్కారు. దీంతో మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు సీనియర్లు దూరంగా ఉంటున్నారు. నిన్నటికి నిన్న టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సబ్ స్టేషన్ల వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది. కానీ ఒక వర్గం నాయకులే కార్యక్రమానికి హాజరు అవ్వడంతో కార్యక్రమం ఆశించిన మేరకు గుర్తింపు రాలేదు. కార్యక్రమం బోసిపోయింది. సరైన గుర్తింపు, సమన్వయం లోపం కారణంగా సీనియర్లు అలక పాన్పు ఎక్కినట్లు ప్రచారం జరుగుతుంది. ఒకప్పుడు పాలకుర్తి కాంగ్రెస్ పార్టీకి పెట్టింది పేరు. పలువురు నాయకులు ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యారు. బసంతనగర్ కేశోరాం కార్మిక సంఘం ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ తన ఉనికిని చాటుకుంది. ప్రస్తుత జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, రామగుండం నియోజక వర్గం ఇన్‌ఛార్జి అయినటువంటి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ కాంగ్రెస్ పార్టీ జెండాను రెపరెపలాడించారు. కానీ ఈ మధ్య కాలంలో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ మండలంలో తగ్గుతుంది. మండలంలో కాంగ్రెస్ పార్టీకి కొంత ఓటు బ్యాంక్ ఉంది. కానీ నాయకుల సమన్వయ లోపం, సీనియర్ల అలక పాన్పు వల్ల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో, అభిమానుల్లో అసహనం వ్యక్తం అవుతుంది. రెండు వర్గాలుగా నాయకులు మారడంతో ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు ఆశించిన మేరకు మండలంలో ముందుకు సాగడం లేదు. బిఆర్ఎస్ నాయకులు బుధవారం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నిర్వహించిన కార్యక్రమం అట్టహాసంగా సాగింది. మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఇంజపురి నవీన్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా సాగిన నిరసన కార్యక్రమం మండలంలో చర్చనీయాంశంగా మారింది. అదే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈసాలతక్కళ్లపల్లి సబ్ స్టేషన్ వద్ద నిర్వహించి కెసిఆర్ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం బోసిపోయింది.

### పార్టీ గెలుపు కొరకు కష్టపడుతాం...

పార్టీ గెలుప కొరకు తాము శ్రమిస్తామని పలువురు సీనియర్ నాయకులు అభిప్రాయపడుతున్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రతి కార్యక్రమాన్ని భుజాన వేసుకొని పని చేస్తున్నామని, కానీ తమకు సరైన గుర్తింపు లేకుండా పోతుందని, సమన్వయం చేసే వారు కూడా లేరని పలువురు సీనియర్ నాయకులు అభిప్రాయ పడుతున్నారు. పార్టీ గెలుపు కోసం పని చేసే తమను కలుపుకుపోయే నాయకత్వం లేకపోవడం విచారకరమని వారు అభిప్రాయ పడుతున్నారు. తమను కావాలనే దూరం తమపై 'ప్రత్యేక' ముద్ర వేసి తమను దూరం పెడుతున్నారనేటువంటి అభిప్రాయాలను సీనియర్లు వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న ఈ తరుణంలో కూడా నాయకులు మండల కాంగ్రెస్ నాయకుల్లో సమన్వయ లోపం కొట్టచ్చినట్లు కనపడటం ఈ సందర్భంలో గమనార్హం.

# దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు నిందితుల అరెస్ట్

## - ఒక బైక్ స్వాధీనం



**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**

సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మార్కండేయ కాలనీలో బైక్, రెండు కిరాణా షాపుల్లో దొంగతనం జరిగిందని బాధితులు ఫిర్యాదు చేయగా ఎస్ఐ విజయేందర్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సుల్తానాబాద్ ఎస్ఐ సిబ్బందితో కలిసి కాల్వ శ్రీరాంపూర్ ఎక్స్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా, నలుగురు వ్యక్తులు వేముల చంద్రప్రకాష్, బుడిమ ఓదెలు, ఏర్ల చైతన్య, ఓజ్జ రణదీప్‌లు అనుమానాస్పదంగా కనిపించగా, వారిని వెంటనే అదుపులోకి తీసుకొని విచారించగా, సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని మార్కండేయకాలనీకి చెందిన వారమని, కొద్ది రోజుల క్రితం బైక్, కిరాణా షాపులో దొంగతనాలకు పాల్పడింది మేమేనని ఒప్పుకున్నారని అన్నారు. దొంగిలించిన బైక్‌ను అమ్మడానికి వెళ్తున్నామని చెప్పడంతో వారిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించి, వారి వద్దనున్న బైక్ స్వాధీనం చేసుకున్నామని అన్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని సిఐ జగదీష్ తెలిపారు. పరారీలో మరో నిందితుడున్న ఉన్నట్లు పేర్కొన్నారు. దొంగలను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన ఎస్ఐ విజయేందర్, ఎఎస్ఐ తిరుపతి రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ తిరుపతి రావు, పిసిలు తిరుపతి, కిరణ్, శ్రీనివాస్‌లను సిఐ జగదీష్ అభినందించారు.

# ధర్మపురి వార్త

## తెలంగాణపై ఆంధ్ర నాయకులు విషం చిమ్ముతున్నారు

### -విద్యారంగంలో ఏపీకి ఒక్క అవార్డైన వచ్చిందా

**కరీంనగర్ ప్రభాతవార్త:**



గురువారం కరీంనర్‌లోని కరీంనగర్ సర్క్యూట్ హౌజ్‌లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. విద్యావ్యవస్థలో తెలంగాణ కేరళను మించిపోయిందని, తెచ్చుకున్న తెలంగాణలో ఆంధ్ర నాయకులు విషం చిమ్ముతున్నారని, అప్పటి కాంగ్రెస్ నాయకులే ఇప్పటి వైఎస్సార్ సిపి మంత్రులని, బోత్స సత్యనారాయణ విద్యా వ్యవస్థపై కామెంట్ చేశారు. కేంద్ర ప్రభుత్వమే తెలంగాణలో విద్యా విధానం బాగుందని మెచుకున్నారని, ఉమ్మడి రాష్ట్రంలో గురుకులాలు లేవన్నారు. 298 గురుకులాలు మాత్రమే ఉండేవని, ఉమ్మడి రాష్ట్రంలో విద్యా వ్యవస్థ సరిగా లేదన్నారు. ఇప్పుడు తెలంగాణలో 1009గురుకులాలు ఉన్నవి 6,75,00 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఒక్కొక్క విద్యార్థిపై రూ.లక్ష ఖర్చు తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. ఎపీలో 308 గురుకులాలు మాత్రమే ఉన్నవి. 25000 మంది విద్యార్థులు మాత్రమే గురుకులాలలో చదువుతున్నారని, బోత్స సత్యనారాయణని తలకాయ ఎక్కడ పెట్టుకుంటావని, తప్పు జరిగితే మా ముఖ్యమంత్రి పబ్లిక్ కమీషన్‌లో అవకతవకలు జరిగే దొంగలని దొరకపట్టిరారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు ఉద్యోగాలు అమ్ముకున్న చరిత్ర మీదని, తెలంగాణ రాష్ట్రం సిద్ధించక ఆంధ్ర వారి కన్ను తెలంగాణ మీదనే ఉన్నది. తెలంగాణతో మీకేమి పని అని అన్నారు. తెలంగాణలో పైరవీలకి తావు లేదని, ఆంధ్ర నాయకులు మీ విద్యా విధానం చూసి సిగ్గుతో తలవంచుకోవాలని, దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో తెలంగాణ ఉందని తెలియజేశారు.

# భగవతిలో చదరంగ విజేత




**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:**

యొనైటెడ్ వరంగల్ చెస్ అకాడమీ, వరంగల్ వారు నిర్వహించిన అండర్ -13 చదరంగ పోటీలలో భగవతి పాఠశాలకు రెండవ తరగతి విద్యార్థి మాస్టర్ కె.ఈశాంత్ ఆసయి పాల్గొనగా మొదటి బహుమతి గెల్చుకుని తన ప్రతిభను చాటాడు. ఇందుకు గాను పాఠశాల చైర్మన్ రమణారావు, ఈశాంత్‌సాయికి ప్రత్యేక అభిందనలు తెలియజేస్తూ అలాగే మరిన్ని విజయాలను సాధించాలని ప్రోత్సహించారు.

# రామగుండం రాజకీయాలలో వేడెక్కుతుంది

- రామగుండంలో ఐదుగురు కార్పొరేటర్ల జంప్
- కాంగ్రెస్ గూటికి చేరేందుకు నిర్ణయం... ముహూర్తమే ఆలస్యం
- బిఆర్ఎస్‌తోపాటు పార్టీలో ఉన్న సింహాలు, కార్మిక నాయకులు కూడా ?
- కాలనీలో భారీ ప్రభావం - గుసగుసలాడుతున్న పార్టీ శ్రేణులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ రాజకీయాలలో క్రమంగా వేడెక్కుతుంది. ఇంత కాలం అంతర్గత కుమ్ములాటలుగా ఉన్న ఈ వ్యవహారం కాస్త త్వరలోనే భట్టబయలు అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాజకీయాలలో శాశ్వతమైన మిత్రులు, శాశ్వతమైన శత్రువులు ఉండరనేది శాశ్వతమైన సత్యం. దరిమిలా ఇంతకు ముందు కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారు కూడా ఈ నలుగురు, అయిదుగురు జాబితాలో ఉన్నట్లు తెలుస్తుంది. అందుకే రామగుండం ప్రాంతంలో ఏ పార్టీ నాయకులైన మరో పార్టీలో చేరడానికి ఎవ్వరూ కూడా ఆలోచించడం లేదు. ప్రస్తుతం రామగుండం మున్సిపల్‌కార్పొరేటర్లు కొందరు బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి దాదాపుగా అన్ని రకాలుగా ఒప్పందాలు జరిగాయని పార్టీ వర్గాలలో చర్చ జరుగుతుంది. అయితే ఇందులో కొందరు బిఆర్ఎస్ పార్టీ టికెట్ ద్వారా గెలుపొందిన వారు కాగా మరికొందరు సింహం గుర్తుతో గెలిచి తిరిగి బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్న వారు కూడా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. అయితే ఇది అసలే ఎన్నికల సమయం ఈ కీలకమైన సమయంలో అధికార పార్టీ నుంచి ప్రతిపక్ష పార్టీలో చేరడానికి సిద్ధపడుతున్నారంటే ఇక్కడ కొన్ని బలమైన కారణాలు కూడా ఉండవచ్చని కొందరు సీనియర్ నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చేరెది యైటింక్లయిన్‌కాలనీ, ఎన్టీపీసీ, రామగుండం ప్రాంతాలకు చెందిన కార్పొరేటర్లు ఉన్నారని, వీరితోపాటు బిఆర్ఎస్ అనుబంధ టిబిజికెఎస్ సంఘానికి చెందిన ముఖ్య నాయకులు కూడా ఉన్నట్లు తెలుస్తుంది. ఎన్నికల వేల అధికార పార్టీ నుంచి కొంత వరకు ప్రాబల్యం కలిగిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడమంటే ఒక రకమైన సంచలనం అని భావిస్తున్నారు. ఇలాంటి చేరికలతగో రానున్న ఎన్నికలలో బలాబలాలపై ప్రభావితం చేస్తాయి అన్న చర్చలు వస్తున్నాయి. కాగా ఈ చేరికల ప్రస్థానం రామగుండం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ ద్వారా సంప్రదింపులు జరుపగా, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చొరవ, ఆహ్వానం ఉన్నట్లు సమాచారం. ఈ పరిణామాలు రానున్న ఎన్నికలను మరింత ఉరుకులు, పరుగులు పెట్టిస్తున్నాయి.

# ప్లాస్టిక్ మేనేజ్‌మెంట్ యూనిట్‌ను పరిశీలించిన జడ్పీ సీఈవో

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ప్లాస్టిక్ మేనేజ్మెంట్ యూనిట్‌ను జడ్పీ సీఈవో గౌతంరెడ్డి గురువారం పరిశీలించారు. చందుర్తి మండలానికి ఒక యూనిట్ మంజూరు కాగా పనులు జరుగుతున్న నేపథ్యంలో అధికారులతో కలిసి జడ్పీ సీఈవో పరిశీలించారు. రెండు రోజుల్లో పనులు పూర్తిచేసి యూనిట్‌ను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉందని, పరిశుభ్రతపై ప్రతిఒక్కరూ దృష్టిసారించాలన్నారు. అలాగే స్మశాన వాటిక, నర్సరీను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్‌డివో చీకోటి మదన్‌మోహన్, డిపివో రవీందర్, ఏపిడి నరసింహులు, పంచాయతీరాజ్ ఈఈ సూర్య ప్రకాష్, చందుర్తి ఎంపిడివో రవీందర్, ఎంపివో ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- మెడికల్ హబ్‌గా జగిత్యాల - ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ వైద్యం
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ 66 మందికి రూ.24.87 లక్షల విలువగల చెక్కులను లబ్దిదారులకు జగిత్యాల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం మోతె రోడ్డులో అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు 10 వేల మందికి పైగా రూ.10 కోట్ల విలువగల సిఎం సహాయనిధి చెక్కులను అందజేశామని అన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో సిఎం సహాయనిధి ఆంధ్రకే పరిమితం అయ్యేవని,రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి నిరుపేదలకు సిఎం సహాయనిధి చెక్కుల అవకాశం కల్పించారని అన్నారు.సిఎం సహాయనిధి నిరుపేదల పాలిట వరం అని అన్నారు.చేసిన పని చెప్పడానికే సమయం సరిపోతలేదని,ఇక ప్రతిపక్ష నాయకులను విమర్శించే సమయం లేదని అన్నారు.మెడికల్ హబ్‌గా జగిత్యాల మారిందని అన్నారు.రూ.200 కోట్లతో మెడికల్ కళాశాల పనులు జరుగుతున్నాయని రెండవ విద్య సంవత్సరానికి సైతం అనుమతులు వచ్చాయని అన్నారు. విద్య,వైద్యం, వ్యవసాయంలో తెలంగాణ ప్రత్యేక దృష్టి సారించింది అని అన్నారు.ఆరోగ్య శ్రీ అదనంగా కొన్ని వ్యాధులను చేర్చడం వల్ల పేదలకు ఉపయోగంగా మారిందని, ఆరోగ్య శ్రీ నిర్వీర్యం అనే ప్రతిపక్ష మాటలు పచ్చి అబద్ధాలు అని అన్నారు.గతంలో కన్నా ఆరోగ్యశ్రీలో అదనంగా కొన్ని రోగాలకు వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు.ఆరోగ్యశ్రీ విషయంలో గత ప్రభుత్వంలో కన్నా ఆరోగ్య శ్రీలో ఎక్కువ సేవలు అందించామని అన్నారు.జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో 110 మంది వైద్యులు ఉన్నారని, నరాలు, గుండె, కిడ్నీ,క్యాన్సర్ తదితర వ్యాధులకు చికిత్స అందిస్తున్నామని అన్నారు.2022-23 సంవత్సరానికి ఆరోగ్యశ్రీ ప్రభుత్వ ఆసుపత్రిలో చేసిన సేవలకు గాను ఆదాయం వస్తుందని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రి సేవలు ఉపయోగించుకోవాలని కోరారు.రూ.4 కోట్లతో తెలంగాణ డయాగ్నోస్టిక్ ఏర్పాటు ద్వారా 134 రకాల వ్యాధులకి ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్నామని అన్నారు.జగిత్యాల జిల్లా ఆసుపత్రిలో రూ.1.80 కోట్లతో సిటీ స్కాన్ ఏర్పాటు చేశామని అన్నారు.రేడియాలజీ ల్యాబ్ సైతం అందుబాటులో ఉందని అన్నారు.జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో గతంలో 100 పడకల ఆసుపత్రి ఉంటే నేడు 330 పడకల ఆసుపత్రిగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్‌లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓసిపి 1ను సందర్శించిన డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మైన్స్ సేఫ్టీ

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 3 ఏరియా పరిధిలోని ఓసిపి 1ను సౌత్ సెంట్రల్ జోన్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మైన్స్ సేఫ్టీ భూషనన్ ప్రసాద్ సింగ్ గురువారం సందర్శించారు. ప్రాజెక్ట్‌కు వచ్చిన ఆయనకు ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాక్రిష్ణ ఘన స్వాగతం పలికారు. ఓసిపి 1కు సంబంధించిన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయనకు వివరించారు. ఓసిపి 1లో నిర్వహిస్తున్న కార్డిఆయక్ స్క్రీనింగ్ క్యాంప్‌ను ఆయన పరిశీలించారు. అనంతరం ప్రాజెక్ట్ ఆవరణలో పూల మొక్కలు నాటారు. అనంతరం ఓసిపి 1లో పని చేస్తున్న యంత్రాల వివరాలను తెలుసుకొనిరికార్డులను పరిశీలించారు. ఓసిపి 1 గని పని స్థలాలను వ్యూపాయింట్ నుంచి వీక్షించారు. కార్యక్రమంలో డిఎంఎస్ మైనింగ్ నాగేశ్వర్ రావు, డిఎంఎస్ బానోతు వెంకన్న, డిఎంఎస్ ప్రేమ్‌కుమార్, జిఎం సేఫ్టీ కార్పొరేట్ కె.గురవయ్య, ఆర్జీ 3 జిఎం ఎన్.సుధాకర్ రావు, జిఎం సేఫ్టీ రామగుండం రీజియన్ ఎస్.సాంబయ్య, ఏరియా రక్షణాధికారి వెంకట రమణ, మెనేజర్ ఉదయ్ హరిజన్ తదితరులున్నారు.



## తెలంగాణ ప్రజలంతా సంతోషంగా ఉండాలి

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



**ధర్మపురి,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉండాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పోచమ్మతల్లిని వేడుకున్నారు. ధర్మపురి మండలంలోని జైనా గ్రామంలో భక్తులు గురువారం నిర్వహించిన బోనాల కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు.మంత్రి కొప్పుల ఈశ్వర్ భక్తులతో కలిసి బోనాన్ని ఎత్తుకొని పోచమ్మ తల్లికి సమర్పించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని పోచమ్మ తల్లిని వేడుతున్నారు. అంతకుముందు ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జైన గ్రామానికి చెందిన పలువురు వ్యక్తులు బిఆర్ఎస్ పార్టీలో చేరగా మంత్రి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బారాస ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## రామగుండం కమీషనరేట్ అర్ధ వార్షిక నేర సమీక్ష సమావేశం

- పలువురు అధికారులకు ప్రశంసా పత్రాలు అందించిన సిపి



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** గోదావరిఖనిలోని రామగుండం పోలీస్ కమీషనరేట్ నూతన భవనంలో అర్ధ వార్షిక నేర సమీక్ష సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా సిపి రెమా రాజేశ్వరీ పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, మంచిర్యాల డిసిపి సుధీర్ కేకన్‌లతో కలిసి పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల పరిధిలోని పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. యుఐ కేసుల డిస్పోజల్, ఎస్సీ, ఎస్టీ, విమెన్ ఎగైనెస్ట్ కేసులు, ఫోక్సో కేసులు, సీనియర్ సిటిజన్ మెంటెనెన్స్ యాక్ట్ కేసుల ప్రకారం కన్విక్షన్, నిందితులు నిర్దోషిగా విడుదలకు పోలీసులకు వ్యతిరేకంగా కోర్టులో అప్పీలు ఫిటిషన్లపై సమీక్షించారు. ఫంక్షనల్ వర్టికల్స్ వారిగా అధికారుల, సిబ్బంది పని తీరు, వర్టికల్స్, పని తీరు మెరుగు పడాల్సిన వర్టికల్స్ శిక్షణపూ సూచనలు, ఆదేశాలు చేశారు. విలేజ్ సిసిటివి ప్రాజెక్ట్ ద్వారా రామగుండం పోలీస్ కమీషనరట పరిధిలో గ్రామాల వారీగా సిసి కెమరాల ఏర్పాటు, కెమరాల పని తీరుపై సమీక్షించారు. సిసిటిఎన్ఎస్ వెర్షన్ 2.0 వినియోగంపై అధికారులకు శిక్షణ, క్రైమ్ డేటా బేస్ మెనెజ్మెంట్ పని తీరుపై సమీక్షించారు. ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్, డ్రంక్ అండ్ డ్రైవ్‌కేసులు, ఆకస్మిక తనిఖీలు, ఇ పెట్టి కేసులు, ఐడి లిక్కర్ గంజాయి, నకిలీ విత్తనాల అక్రమ రవాణా, నిల్వకు సంబంధించిన కేసుల వివరాలు, తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. అదేవిధంగా పలు అంశాలపై సమీక్షించడంతోపాటు కమీషనరేట్ పరిధిలో ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటుపై అధికారులతో సమీక్షించారు. గత ఆరు నెలలో పెద్దపల్లి జోన్ పరిధిలో, మంచిర్యాల జోన్ పరిధిలోనమోదైన కేసుల వివరాలపై తెలుసుకున్నారు. అనంతరం దశాబ్ది ఉత్సవాలట సందర్భంగా సిఎం బందోబస్తు పటిష్ట ఏర్పాట్లుచేసిన డిసిపిలకు ఈ సందర్భంగా సిపి ప్రశంసా పత్రాల ను అందజేసి, అభి నందించారు. అదే విధంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో గత రెండు నెల లుగా ఫంక్షనల్ వర్టికల్స్‌లో ప్రతిభ కనబరిచిన నలుగురు సిఐలు, ఇద్దరు మహిళా ఎస్ఐలు, 18 మంది ఎస్ఐలు, ఆరు గురు ఎఎస ఐలు, 45 మంది కానిస్టేబుల్స్, 19 మంది హెడ్ కానిస్టేబుల్స్, ఆరుగురు మహిళా కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్, ఇద్దరు హోంగార్డులకు రివార్డు లను అందజేశారు.





